స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com

PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 109 | ఆదివారం, 6 సెప్టెంబర్, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 109 | SUNDAY, SEPTEMBER 6, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |


## కాంగ్రెస్ పాలనలో భూముల కష్టాలు

- సమస్యలు గాలికొదిలేసి దేనికి ఈ సంబరాలు? • ప్రభుత్వం కుంభకోణాలమయం అయింది
- రేవంత్ సర్కార్ తీరుపై హరీశ్‌రావు ఫైర్ • మంచిర్యాల వేదికగా హరీశ్‌రావు తీవ్ర విమర్శలు

2

# కల్వకుంట్ల కుటుంబమా? కాస్కోండి

- సిరిసిల్లపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తా • సిద్దిపేటలోనూ కాంగ్రెస్‌దే గెలుపు • వెయ్యి రోజుల్లో కేసీఆర్‌కు రూ.22 కోట్లు ఖర్చు
- ప్రభుత్వ సొమ్ము తీసుకొని అసెంబ్లీకి రావట్లేదు • ప్రజా సమస్యలు కేసీఆర్ ప్రస్తావించరా? • సీట్లు పెరిగితే 117 గెలుస్తాం • ఇప్పుడున్నవే అయితే 90 గెలుస్తాం
- ఏడాదిలో 70 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం
- నకిరేకల్ బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి
- వంద పడకల ప్రభుత్వ ఆస్పత్రి ప్రారంభం





హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

విషయంపైనైనా చర్చించేందుకు తాను సిద్ధమన్న సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీకి రావాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు సవాల్ విసిరారు. నల్గొండ జిల్లా నకిరేకల్‌లో వంద పడకల ప్రభుత్వ ఆస్పత్రిని ప్రారంభించిన అనంతరం, స్థానిక రాజీవ్‌గాంధీ మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ఏడాదిపాటు రాకపోతే తొలగిస్తామని, వెయ్యి రోజుల్లో కేసీఆర్‌కు రూ.22 కోట్లు ఖర్చయ్యిందని, ప్రభుత్వ సొమ్ము తీసుకొని అసెంబ్లీకి రావట్లేదని అన్నారు. ప్రజల సొమ్ము తిని ప్రజా సమస్యలు ప్రస్తావించరా? అని నిలదీశారు. బీఆర్ఎస్ అనే మొక్కను తెలంగాణలో మొలకెత్తనివ్వమని, సిరిసిల్ల, సిద్దిపేటలోనూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుస్తోందని ఆశాభావం వ్యక్తం చేశారు. 'ఈ నెలఖరుకు వస్తా, సిరిసిల్లపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తా, వచ్చే నెలలో సిద్దిపేటకు వస్తా, కాస్కోండి కల్వకుంట్ల కుటుంబమా?, సీట్లు పెరిగితే 117 సీట్లు గెలుస్తాం, ఇప్పుడున్న సీట్లే ఉంటే 90 సీట్లు గెలుస్తాం' అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజాపాలన పోవాలి పాపాల భైరవుడు రావాలి అని వాళ్లు కోరుకుంటున్నారని, మిగతా 2లో..





# విద్యావ్యవస్థలో సమూల మార్పులు

- టెక్నాలజీని అందిపుచ్చుకుంటూ ముందుకు సాగాల్సిందే
- పలువురు ఉత్తమ ఉపాధాయులకు ప్రశంసా పత్రాలు అందజేత • రాష్ట్ర అభివృద్ధి ఉపాధ్యాయుల చేతుల్లోనే • ఉపాధ్యాయ దినోత్సవంలో సిఎం చంద్రబాబు

విజయవాడ, (వార్త వేదిక సూర్య):

ఏ కన్వెన్షన్‌లో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తోపాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులతో పాటు ఉత్తమ ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు ఏమన్నారంటే...దేశ భవిత అయిన విద్యార్థులను తీర్చిదిద్దుతోన్న టీచర్లందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు. రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే ఉపాధ్యాయుల నియామకాలు జరగాలన్న ఆలోచనతో తమ హయాంలోనే డీఎస్సీ నోటిఫికేషన్లు ఇచ్చాం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తొలి సంతకం కూడా మెగా డీఎస్సీ ద్వారా టీచర్ల నియామకం చేపట్టాం. వైసీపీ నేతలు 350కి పైగా పిటిషన్లను వేసి నియామకాలను అడ్డుకునే ప్రయత్నం చేశారు. వాటన్నింటినీ దాటుకుని నియామకాలు పూర్తి చేసి ఉద్యోగాలు ఇచ్చాం. ఎక్కువ సమయం పాఠశాలలోనే విద్యార్థులను తీర్చిదిద్దే గురుతర బాధ్యతలో టీచర్లు ఉంటారు. భవిష్యత్తును ఊహించి నిర్ణయాలు తీసుకోవటం వల్లే ఐటీ లాంటి విప్లవాన్ని మిగతా 2లో..

# రెండేళ్లు ఓపికపట్టండి.. సమస్యలన్నీ పరిష్కరిస్తా

- విద్యారంగ రూపురేఖలనుమార్చేస్తా • ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది • అనేక సంస్కరణలు, మార్పులు తేస్తున్నాం
- పెండింగ్ టీచర్ల పదోన్నతులు పూర్తి చేశామన్న రేవంత్ • బదిలీలపై జాగ్రత్తగా వ్యవహరిస్తున్నామన్న సీఎం • రెండేళ్లలో ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తానని హామీ • సాంకేతిక విద్యకు ప్రభుత్వ సహకారం ఉంటుందన్న రేవంత్
- పాలిటెక్నిక్ విధానంలో మార్పులు లేవని స్పష్టీకరణ • కోడంగల్ పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

రాష్ట్రంలో విద్యారంగ రూపురేఖలను మార్చేందుకు ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని, విద్యాశాఖలో అనేక సంస్కరణలు, మార్పులు తీసుకువస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పూర్తి కట్టుబడి ఉందని, తనకు రెండేళ్ల సమయం ఇస్తే అన్ని సమస్యలను సామరస్యపూర్వకంగా పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. వికారాబాద్ జిల్లా కొడంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించిన ఉపాధ్యాయ మిగతా 2లో..




# పేరివిజన్ కమిషన్ నియమిస్తాం

- 2 పెండింగ్ డీఏలను విడుదల చేస్తాం • గత ప్రభుత్వం రద్దు చేసిన అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్ పునరుద్దరణ • ఈహెచఎస్ స్టీమ్ లైన్.. 2022 ఏడాది సరెండర్ లీవుల విడుదల
- ముఖ్యమంత్రి చంద్రబాబు

అమరావతి, (వార్త వేదిక సూర్య):

ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. 12వ పే'రివిజన్ కమిషన్ ఏర్పాటుకు సీఎం చంద్రబాబు ఆమోదం తెలిపారు. అలాగే పెండింగులో ఉన్న 4 డీఏల్లో 2 డీఏల విడుదలకు ముఖ్యమంత్రి అంగీకరించారు. వీటితో పాటు మరికొన్ని ముఖ్యమైన పెండింగ్ అంశాలకు సీఎం గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. సీఎం క్యాంప్ కార్యాలయంలో శనివారం జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లోని ఉద్యోగ సంఘాల నేతలతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. గత ప్రభుత్వం పెండింగులో పెట్టిన ఉద్యోగుల సమస్యలపై చర్చించారు. ప్రస్తుతం రాష్ట్రం ఆర్థికంగా ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. రాష్ట్ర ఆదాయ'వ్యయాల లెక్కలను ఉద్యోగుల ముందు ఉంచారు. రాష్ట్రం ఎన్ని ఇబ్బందుల్లో ఉన్నా.... ఉద్యోగుల సమస్యల పట్ల సానుకూలతతో ఉన్నామని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ మేరకు కొన్ని కీలక నిర్ణయాలను మిగతా 2లో..

## ఎస్సీ, ఎస్టీలపై అట్రాసిటీ కేసుల్లో వేగంగా విచారణ

- పెండింగ్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి • ఎస్సీ, ఎస్టీల ఆర్థిక సాధికారతకు సమగ్ర కార్యాచరణ
- ఏజెన్సీ ప్రాంతాల్లో అవకాశాలు కాదు... అవగాహన లేకే వెనుకబాటుతనం • ఎస్సీ, ఎస్టీ హైపవర్ కమిటీ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

అమరావతి, (వార్త వేదిక సూర్య):



ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి విచారణ వేగంగా జరిపి నిందితులకు త్వరితగతిన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా కోర్టుల్లో పరిష్కరించేలా చూడాలని, ప్రత్యేక సెషన్ కోర్టులు, స్పెషల్ కోర్టుల్లో కేసులను రేషనలైజ్ చేసి పరిష్కరించాలని సీఎం సూచించారు. చట్టాన్ని దుర్వినియోగం చేయకుండా, తప్పు చేసిన వారికి శిక్షపడేలా వ్యవస్థ పనిచేయాలని స్పష్టం చేశారు. సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల మిగతా 2లో..



## సర్కారు కాదు.. సర్కస్ నడుస్తోంది

- సీఎం, మంత్రుల మధ్య కమీషన్ల కోసం కొట్లాట
- ఉద్యోగ నోటిఫికేషన్‌లు మరిచి లూటిఫికేషన్‌లో తేడాలపై గొడవ • కాంగ్రెస్ సర్కారే రిజైన్ చేయాలి
- కరీంనగర్ యువ సమర భేరిలో కేటీఆర్

2 లో..



## రూ.70వేల కోట్ల పెట్టుబడి.. 7వేల మందికి ఉపాధి

- హైదరాబాద్‌లో దేశంలోనే అతిపెద్ద ఏఐ డేటా సెంటర్ • టీసీఎస్–హైపర్‌వాల్ట్‌తో రాష్ట్ర ప్రభుత్వ ఒప్పందం • దేశానికి ఇది చారిత్రాత్మక ప్రాజెక్టు: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

దేశంలోనే అతిపెద్ద ఏఐ డేటా సెంటర్ క్యాంపస్ హైదరాబాద్‌లో ఏర్పాటు కానుంది. టీసీఎస్ అనుబంధ సంస్థ హైపర్‌వాల్ట్ ఆధ్వర్యంలో చేపట్టనున్న ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదిరింది. సుమారు 250 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో 1 గిగావాట్ (1,000 మెగావాట్ల) సామర్థ్యంతో అత్యాధునిక ఏఐ డేటా సెంటర్ క్యాంపస్‌ను అభివృద్ధి చేయనున్నారు. ఈ ప్రాజెక్టు విషయమై టీసీఎస్ ప్రతినిధుల బృందం శనివారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో సమావేశమైంది. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డి, మిగతా 2లో..

## 30% కమీషన్ సర్కార్ ఇది

- కాంగ్రెస్‌పై రాంచందర్‌రావు ధ్వజం • 22ఏపై హైకోర్టు జడ్జితో విచారణకు డిమాండ్ • రాష్ట్రాన్ని 'ఆర్‌ఆర్ రియల్ ఎస్టేట్ కంపెనీ'గా మార్చేసిన కాంగ్రెస్: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి • నిషేధిత జాబితాలో కోటి ఎకరాలు: ఏలేటి • సోనియా, రాహుల్‌కు రాష్ట్రం నుంచి నెలకు 400 కోట్లు: ఈటల



2 లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి:2 | సంచిక: 109 ఆదివారం 6 సెప్టెంబర్, 2026

## సర్కారు కాదు.. సర్కస్ నడుస్తోంది

కరీంనగర్, (వార్త వేదిక సూర్య):

"ఉద్యోగ నోటిఫికేషన్లు, యూత్ డిక్లరేషన్లు మరిచి మంత్రు లు, ముఖ్యమంత్రి కమీషన్లు, వాటాల కోసం కొట్లాడుతున్నరు.. నోటిఫికేషన్‌లు మరిచి లూటిఫికేషన్‌లో తేడాలు వచ్చి వాళ్లకు వాళ్లే తిట్టుకుంటున్నరు. రాష్ట్రంలో సర్కారు కాదు.. సర్కస్ నడుస్తోంది'' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కరీంనగర్‌లో శనివారం నిర్వహించిన 'యువ సమరభేరి'లో ఆయన ప్రసంగించారు. కాంగ్రెస్ యువతను మోసం చేసిందని, ఆ పార్టీ ప్రభుత్వానికి యువతనే పిండం పెడతారని అన్నారు. "మేము ఏడున్నరేళ్లలో 2.32 లక్షల ఉద్యోగ నియామకాల ప్రక్రియ చేపట్టాం. 1,60,083 పోస్టులు భర్తీ చేశాం. మిగతావి చేసే టైంలోనే కాంగ్రెస్ వాళ్లే కోర్టులకు పోయి అడ్డుకున్నరు. మేము భర్తీ చేసింది అబద్ధమని నిరూపిస్తే నేను కరీంనగర్ గడ్డమీద నుంచే రాజీనామా చేసి రాజకీయాలను వదులుకుంటాను'' అని కేటీఆర్ సవాలు చేశారు. ఇంజనీరింగ్ విద్యను సీఎం రేవంత్‌రెడ్డి క్రిమినల్ వేస్ట్ అనడంపైనా కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. "సీఎం రేవంతే ఒక క్రిమినల్ వేస్ట్. ఓటుకు నోటు దొంగ. తెలంగాణను భ్రష్టు పట్టిస్తున్నారు. పాలిటెక్నిక్ కాలేజీల భూములను కొట్టేయడానికే సీఎం పాలిటెక్నిక్‌ను స్కిల్ యూనివర్సిటీలో కలుపుతున్నారు'' అని మండిపడ్డారు. వంద రోజుల్లో అమలు చేస్తామన్న హామీలు వెయ్యి రోజులైనా ఇస్తలేరని కేటీఆర్ అన్నారు. కాంగ్రేసును కాల్చి బూడిద చేసేందుకు యువత, నిరుద్యోగులు నిప్పుకణికలవ్వాలని ఈ సందర్భంగా కేటీఆర్ పిలుపునిచ్చారు.

**కాంగ్రేసును నిషేధిత జాబితాలో పెట్టే టైం వచ్చింది**

యూత్ డిక్లరేషన్, 2లక్షల ఉద్యోగాల భర్తీ, యూత్ కమిషన్, ప్రయివేట్ కంపెనీల్లో 75శాతం రిజర్వేషన్, రూ.4వేల నిరుద్యోగ భృతి ఇలా ఏ ఒక్క హామీని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదని కేటీఆర్ అన్నారు. పైగా కేసీఆర్ రాజీనామా చేయాలంటున్నారని, కేసీఆర్ ఎందుకు రాజీనామా చేయాలని ప్రశ్నించారు. "కేసీఆర్‌ను కరీంనగర్‌లో 2006 లో రాజీనామా చేయమంటే ఏమైంది. కాంగ్రెస్ మైండ్ బ్లాక్ అయ్యే రిజల్ట్ వచ్చింది. రెండేళ్ల తరువాత మళ్లీ కేసీఆరే సీఎం అవుతారు. పేద ప్రజల భూములను నిషేధిత జాబితాలో పెట్టిన కాంగ్రేసును నిషేధిత జాబితాలో పెట్టే సమ యం వచ్చింది. 420 హామీలు నెరవేర్చనందుకు ఈ ప్రభుత్వం 420 సార్లు రాజీనామా చేయాలి'' అని పేర్కొన్నారు. "కమీషన్ల మత్తులో కాంగ్రెస్ ఉంటే.. కంపెనీలను బీజేపీ వాళ్లు గుజరాత్‌కు ఎత్తుకెళ్తున్నారు. ఇక్కడ ఉన్న 8 మంది ఎంపీలు ఏమి చేస్తున్నారు'' అని కేటీఆర్ నిలదీశారు.

## కాంగ్రెస్ పాలనలో భూముల కష్టాలు..

- సమస్యలు గాలికొదిలేసి దేనికి ఈ సంబరాలు?
- ప్రభుత్వం కుంభకోణాలమయం అయింది
- రేవంత్ సర్కార్ తీరుపై హరీశ్ రావు ఫైర్
- మంచిర్యాల వేదికగా హరీశ్‌రావు తీవ్ర విమర్శలు

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

మాజీ మంత్రి, బీఆరఎస్ నాయకుడు హరీష్‌రావు మంచిర్యాల, కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక ప్రజలను కలిసి వారి సమ స్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలపై విమ ర్శలు చేశారు. గతంలో బీఆరఎస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల ప్రజలకు అందిన భూముల విషయంలో ప్రస్తుతం ఇబ్బందులు ఎదురవుతున్నాయని హరీష్ రావు ఆరో పించారు. కేసీఆర్ ప్రభుత్వం హయాంలో మంచిర్యాల జిల్లాలో ప్రజలకు పట్టాలు అం దించేందుకు జీవో 76ను తీసుకువచ్చామని హరీష్ రావు తెలిపారు. ఈ జీవో ద్వారా అర్హులైన పలువురు ప్రజలకు భూములకు సంబంధించిన పట్టాలు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ప్రజలకు సౌకర్యం కల్పించడం, భూములపై వారికి హక్కులు కల్పించడమే లక్ష్యంగా అప్పటి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఆయన అన్నారు. అయితే ప్రస్తుతం అధికారంలో ఉన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం జీవో 22ఏను తీసుకువచ్చి గతంలో పంపిణీ చేసిన పట్టా భూములను నిషేధిత జాబితాలో చేర్చిందని హరీష్‌రావు ఆరోపించారు. దీనివల్ల పట్టాలు ఉన్నప్పటికీ ఆయా భూములకు సంబంధించిన లావాదేవీలు, ఇతర వ్యవహారాల్లో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. తమ భూముల విషయంలో స్పష్టత లేకపోవడంతో పలువురు ప్రజలు ఆందోళన చెందుతున్నారని హరీష్ రావు తెలిపారు. ప్రభుత్వం వెంటనే ఈ సమస్యను పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. గతంలో ప్రభుత్వం జారీ చేసిన పట్టాలకు సం బంధించిన అంశాలను పరిగణనలోకి తీసు కుని తగిన నిర్ణయం తీసుకోవాలని కోరారు. మంచిర్యాల జిల్లాతో పాటు కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలోనూ హరీష్ రావు పర్య టించి స్థానిక పరిస్థితులను పరిశీలించారు. ప్రజల నుంచి సమస్యలను తెలుసుకుని వారికి అండగా ఉంటామని తెలిపారు. భూములు, పట్టాలకు సంబంధించిన సమస్యలపై బీఆరవి స్ ప్రజల తరఫున పోరాటం చేస్తుందని చెప్పా రు. జీవో 76, జీవో 22ఏకు సంబంధించిన అంశంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని హరీష్ రావు కోరారు.

## కల్వకుంట్ల కుటుంబమా?.. ఇక కాస్కోండి

(మొదటి పేజీ తరువాయి)

తమ ప్రభుత్వం వచ్చిన ఏడాదిలో 70 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని తెలిపారు. మీ జిల్లాకు ఒకేసారి మూడు ఎమ్మెల్సీ పదవులను ఇచ్చామని, కేసీఆర్ సీఎం అయితే వాళ్ల కుటుంబసభ్యులకు పదవులు ఇచ్చారని, తమ ప్రభుత్వంలో ఉద్యమకారుల పిల్లలకు పదవులు ఇచ్చామని గుర్తు చేశారు. అందరిలాగానే బీఆరఎస్ కార్యకర్తలకూ రేషన్‌కార్డులు, సన్నబియ్యం ఇస్తున్నామని గుర్తు చేశారు. బీఆరఎస్ కార్యకర్తల ఇళ్లలో ఉచిత కరెంట్ వస్తోందంటే మా ప్రభుత్వం కృషి కాదా అని సీఎం ప్రశ్నించారు. మేం ఇచ్చిన రైతుభరోసా నిధులను ఎవరైనా బీఆరఎస్ కార్యకర్తలు వద్దన్నారా అని అడిగారు. సంపాదన పోయిందని బావ, బామ్మర్ది ఏడుస్తున్నారని ఎద్దేవా చేశారు. నాకు చదువు లేదని బీఆరఎస్ నేతలు అంటున్నారు. చదువు లేకపోయినా నాకు సంస్కారం ఉంది. నాకు సంస్కారం ఉంది కాబట్టే మీరు రోడ్లపై తిరుగుతున్నారు. నాకు సంస్కారం ఉంది కాబట్టే కొండా సురేఖ, సీతక్కతో రాఖీ కట్టించుకున్నా. ఎక్కడ ఆస్తి ఇవ్వాల్సి వస్తుందోనని మీరు చెల్లిని బయటకు గెంటేశారు. చెల్లిని బయటకు గెంటేసిన వ్యక్తి ఆడబిడ్డల గురించి ఆలోచిస్తారా?. నాలుగు ఇంగ్లీష్ ముక్కలు వస్తే సరిపోదు. ఆడబిడ్డను చూసుకోవాలి. నీ సంస్కారం ఏంటో నా సంస్కారం ఏంటో అసెంబ్లీకి రా చూసుకుందాం. నేను మంచిగా ఉంటే మీరు ఏదో అనుకుంటున్నారు. బందిపోట్లలా తెలంగాణను దోచుకున్నారు. వచ్చే ఎన్నికల్లోనూ కాంగ్రెస్ ప్రభుత్వమే వస్తుందన్న రేవంత్ రెడ్డి నకిరేకల్ గడ్డా కాంగ్రెస్ అడ్డా అని వేముల వీరేశం నిరూపించారని తెలిపారు. నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధికి అండగా ఉండాలని వీరేశం కోరారని అన్నారు. గత ప్రభుత్వం అమలుచేసిన ఏ పథకాన్ని అయినా రద్దు చేశామా అని అడిగారు. మీరు ఇచ్చిన పథకాలను మరింత మెరుగ్గా ఇస్తున్నామని, బీఆరఎస్ ప్రభుత్వం వల్ల రైతులు అనేక రకాలుగా మోసపోయారని, చివరి విడత రైతుభరోసా నిధులు వేయకుండానే గద్దె దిగిపోయారని పేర్కొన్నారు. మీరు ఎగవేసిన రైతుభరోసా రూ.36 వేల కోట్లను రైతుల ఖాతాల్లో వేశామని, రాష్ట్రాన్ని అన్ని రకాలుగా ముంచి గద్దె దిగిపోయారని, వడ్ల కొనుగోలు, రైతుభరోసా, వడ్లకు బోనస్, ఉచిత కరెంట్ ఇస్తున్నామని వెల్లడించారు. మీకు ధైర్యం ఉంటే అసెంబ్లీకి రండి. అన్నీ చర్చిద్దాం. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కోసం రూ.11 వేల కోట్లు ఇచ్చాం. ఇవాళ కోటి మంది మహిళలు బస్సుల్లో ప్రయాణం చేస్తున్నారు. మహిళలకు ఉచిత బస్సు ఇవ్వడం చూసి కొందరు తట్టుకోలేకపోతున్నారు. మహిళలకు ఉచిత బస్సు రద్దు చేయాలంటూ ఆటో డ్రైవర్లను రెచ్చగొడుతున్నారు. సమస్యలు ఏంటో చెప్పాలని ఆటో డ్రైవర్లతో మాట్లాడుతున్నారు. వీలైన ప్రతిచోటా మహిళలను ప్రోత్సహిస్తున్నాం. కేసీఆర్ ఎప్పుడైనా మహిళల బాగు గురించి ఆలోచించారా?. మహిళలకు పెట్రోల్ బంకులు, సోలార్ నిర్వహణ అప్పగించాం. నిరుద్యోగ యువత ఉసురు పోసుకుని ఇవాళ ఫామ్‌హౌస్‌కే పరిమితం అయ్యారు. పిల్లి శాపాలకు ఉట్లు తెగవని కేసీఆర్ గుర్తుపెట్టుకోవాలి. నల్గొండ జిల్లా నకిరేకల్‌లో రూ.32 కోట్లతో నిర్మించిన 100 పడకల ఆస్పత్రిని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి ఆస్పత్రి మొత్తం తిరిగి పరిశీలించారు. ఆస్పత్రిలో అందించబోయే సేవలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. నకిరేకల్‌లో పలు అభివృద్ధి పనులకు సీఎం శ్రీకారం చుట్టారు. రూ.345 కోట్లతో 12 రకాల అభివృద్ధి పనులకు సీఎం శ్రీకారం చుట్టారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, సమీకృత మండల కార్యాలయాల సముదాయ నిర్మాణాలకు సీఎం శంకుస్థాపన చేశారు.

## రెండేళ్లు ఆగండి.. సమస్యలన్నీ పరిష్కరిస్తా

(మొదటి పేజీ తరువాయి)

దినోత్సవ వేడుకల్లో ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. తల్లిదండ్రులతో సమానంగా సమాజంలో పిల్లల బంగారు భవిష్యత్తుకు బలమైన పునాది వేసేది ఉపాధ్యాయులేనని సీఎం రేవంత్‌రెడ్డి కొనియాడారు. గత పాలకుల హయాంలో ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో పడివున్న ఉపాధ్యాయుల పదోన్నతుల ప్రక్రియను తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే చిత్తశుద్ధితో పూర్తి చేసిందని గుర్తుచేశారు. టీచర్ల బదిలీల విషయంలోనూ ఎక్కడా ఎలాంటి లోపాలు, అభ్యంతరాలకు తావులేకుండా అత్యంత జాగ్రత్తగా వ్యవహరిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని సీఎం తెలిపారు. "రాష్ట్రంలో కొత్తగా 88 మంది విద్యార్థులు ప్రభుత్వ బడుల్లో చేరారు. నేను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకుని ఈ స్థాయికి చేరుకున్నాను. అందుకే ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి నా బాధ్యత. సాంకేతిక విద్యను పేద విద్యార్థులకు మరింత చేరువ చేసేందుకు ప్రభుత్వం అన్నివిధాలుగా సహకారం అందిస్తుంది. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విద్యాశాఖ కమిషన్ ద్వారా దశాబ్దాలుగా పేరుకుపోయిన ఎన్నో సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సంబంధించిన పీఆర్సీ సమస్యను కూడా పరిష్కరించాం" అని ముఖ్యమంత్రి వివరించారు. ఉపాధ్యాయుల పట్ల ప్రభుత్వానికి ఎంతో గౌరవం ఉందని చెబుతూ సీఎం కీలక వ్యాఖ్యలు చేశారు. "ఇటీవల హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద ఉపాధ్యాయులు ధర్నా నిర్వహించడం నన్ను ఎంతో బాధించింది. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నప్పుడు రోడ్డెక్కడం తగదు. చర్చల ద్వారానే పరిష్కారం దొరుకుతుంది" అని ఆయన పేర్కొన్నారు. అంతకుముందు కొడంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఫొటో ఎగ్జిబిషన్‌ను ముఖ్యమంత్రి సందర్శించారు. గత జ్ఞాపకాలు, విద్యా ప్రగతిని ప్రతిబింబించే చిత్రాలను ఆసక్తిగా పరిశీలించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులతో ఆత్మీయంగా ముచ్చటించి, వారితో కలిసి గ్రూప్ ఫొటో దిగారు. ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలుపుతూ బోధనారంగంలో మరింత అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. పాలిటెక్నిక్ విద్యా విధానంలో ఎలాంటి మార్పులు చేయట్లేదని ఈ సందర్భంగా సీఎం పేర్కొన్నారు. పాలిటెక్నిక్ విషయంలో జరుగుతున్న అవాస్తవ ప్రచారాన్ని నమ్మొద్దని సూచించారు. ఉపాధ్యాయులను అడ్డుపెట్టుకుని ప్రభుత్వాన్ని బ్లాక్ మెయిల్ చేయాలని చూస్తున్నారన్న రేవంత్? రెడ్డి, అలాంటి వారి ట్రాప్?లో పడొద్దని కోరారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయన్నారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేందుకు మనమంతా పునరంకితమవుదామని పిలుపునిచ్చిన ముఖ్యమంత్రి, ఉపాధ్యాయుల బాధ్యత తాను చూసుకుంటానని, విద్యార్థుల బాధ్యత టీచర్లు చూసుకోవాలని సూచించారు.అంతకుముందు కొడంగల్ నివాసంలో కార్యకర్తలు, స్థానిక నాయకులతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. కేంద్ర ప్రభుత్వం సర్ పేరుతో ఓట్లను తొలగించే కుట్ర చేస్తోందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. బీజేపీయేతర ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాలను లక్ష్యంగా చేసుకున్నారని అన్నారు. తెలంగాణలో ఓట్లను తొలగించి దొంగ దెబ్బ తీయాలనుకుంటే కాంగ్రెస్ కార్యకర్తలు ఊరుకోరని హెచ్చరించారు. కాంగ్రెస్ అనుకూల ఓట్లను తొలగించాలని చూస్తున్నారన్న ముఖ్యమంత్రి, ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ఓట్లను బీజేపీ టార్గెట్ చేసిందన్నారు. గతంలో ఎన్నికల్లో ఓడించేందుకు ఈడీ, సీబీఐ ఉపయోగించేవారన్నారు. కాంగ్రెస్‌ను ఓడించే కుట్రకు బీఆరఎస్ కూడా బీజేపీకి మద్దతు ఇస్తోందన్న రేవంత్ రెడ్డి, అందరూ అప్రమత్తంగా ఉండి వారి కుట్రలను తిప్పికొట్టాలని స్పష్టం చేశారు.

## విద్యావ్యవస్థలో సమూల మార్పులు

(మొదటి పేజీ తరువాయి)

అందిపుచ్చుకున్నాం. పాలనా సంస్కరణలు, టెక్నాలజీ వినియోగం లాంటి అంశాలే మన తెలుగు వారిని అగ్రస్థానంలో నిలబెట్టాయి. విద్యావ్యవస్థలో సమలమైన మార్పులు వచ్చాయి. టెక్నాలజీని అందిపుచ్చుకుంటూ ముందుకు సాగాల్సిందే నంటూ పిలుపునిచ్చారు.

**ఉద్యోగులు, టీచర్లకు శుభవార్త**

ఉద్యోగులు, టీచర్లకు కూడా ఇవాళ ఓ శుభవార్త తెలియచేయాలని అనుకుంటున్నానని ఉపాధ్యాయ దినోత్సవం సభలో వ్యాఖ్యానించారు. 12వ పీఆర్సీ నియామకానికి ఆంగీకారం తెలియచేశామన్న ముఖ్యమంత్రి, రెండు డీఏలను ఈ అక్టోబరు నుంచి ఇవ్వాలని నిర్ణయించామని చెప్పుకొచ్చారు. 2022 ఏడాది సరెండర్ లీవ్‌ను సంక్రాంతికి ఉద్యోగుల ఖాతాల్లో వేస్తామని తెలిపిన చంద్రబాబు?, పోలీసులకు ఈ దసరాకు అదనపు సరెండర్ లీవ్ ఇస్తున్నామని ప్రకటించారు. పెన్షనర్లకు అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్‌ను 10'15 శాతం పెంచుతున్నామని తెలిపారు. ఎంప్లాస్ హెల్త్ ఇన్సూరెన్స్‌ను కూడా ప్రతినెలా నిధులు జమ చేసేలా నిర్ణయం తీసుకున్నట్లు తెలిపిన సీఎం ఆర్థిక ఇబ్బందులు ఉన్నా బాధ్యతగా ఉద్యోగులను కలుపుకుని వెళ్లాలనే నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటనలతో కరతాళ ధ్వనులతో హర్షం వ్యక్తం చేసారు ఉపాధ్యాయులు.

## పేరివిజన్ కమిషన్ నియమిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

సీఎం ప్రకటించారు. 12వ పీఆర్సీ నియామకానికి అంగీకరించారు. అలాగే 1'7'2024, 1'1'2025లకు చెందిన రెండు డీఏల విడుదలకు ఆమోదం తెలిపారు. ఈ రెండు డీఏలను 2026 అక్టోబర్ 1 నుంచి చెల్లించనున్నారు. ఇక 2022 సంవత్సరానికి సంబంధించిన సరెండర్ లీవులను వచ్చే సంక్రాంతికి ఉద్యోగుల ఖాతాలో వేయడానికి అంగీకరించారు. ఇక పోలీసులకు 1 అడిషనల్ సరెండర్ లీవ్‌ను ఈ దసరాకు చెల్లించేందుకు ముఖ్యమంత్రి సుముఖత వ్యక్తం చేశారు. ఇక గత ప్రభుత్వం రద్దు చేసిన పెన్షనర్ల అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్‌ను వచ్చే ఏడాది జనవరి నుంచి ఇచ్చేందుకు నిర్ణయించారు. దీంట్లో భాగంగా 70 ఏళ్లు దాటిన వారికి 10 శాతం, 75 ఏళ్లు దాటిని వారికి 15 శాతం మేర అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్ వర్తింప చేయనున్నారు. ఇక ఎంప్లాయిస్ హెల్త్ స్కీంను స్టీమ్ లైన్ చేస్తూ వచ్చే నెల నుంచే ఏ నెలకు ఆ నెల ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్‌కు చెల్లింపులు జరపాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఉద్యోగుల కోసం తీసుకున్న ఈ నిర్ణయాలతో ఏటా రూ.2,880 కోట్లు ప్రభుత్వానికి ఖర్చు కానుంది.

**రూ.30 వేల కోట్లకు పైగా పెండింగ్ బకాయిలు చెల్లించాం**

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..." మన రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకోవాలి. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా... గత రెండేళ్ల కాలంలో ఒకటో తేదీన క్రమం తప్పకుండా జీతాలు ఇస్తున్నాం.. రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్లు ఇస్తున్నాం. 11 వేల మంది సీపీఎస్ ఉద్యోగులకు ఓపీఎస్ వర్తింపచేశాం. ఉద్యోగులకు సంబంధించి ఉన్న పెండింగ్ బిల్లుల్లో ఇప్పటి వరకు రూ.30,849 కోట్లు క్లియర్ చేశాం. గత ప్రభుత్వం ఇష్టానుసారంగా వడ్డీలకు అప్పులు తెచ్చింది. ఆర్థిక సంస్థలతో చర్చించి రూ.1.50 లక్షల కోట్ల మేర అప్పులపై భారీగా ఉన్న వడ్డీలను రీ షెడ్యూల్ చేసి తగ్గించుకోగలిగాం. ప్రస్తుతం సరాసరి 9.1 శాతం వడ్డీని ప్రభుత్వం అప్పులపై చెల్లిస్తోంది. ఈ భారాన్ని ఇంకా తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నాం. విధ్వంసమైన వ్యవస్థలను నెమ్మదిగా గాడిన పెడుతున్నాం అన్నారు.

## ఎస్సీ, ఎస్టీలపై అట్రాసిటీ కేసుల్లో వేగంగా విచారణ

(మొదటి పేజీ తరువాయి)

నిరోధక చట్టం అమలు, సంక్షేమంపై రాష్ట్రస్థాయి అత్యున్నత కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీల రక్షణ, సంక్షేమం, విద్య, ఉపాధి, ఆర్థిక సాధికారత, వైద్యారోగ్యం తదితర అంశాలపై సీఎం కీలక సూచనలు చేశారు. గుంటూరు, అనంతపురం, తూర్పుగోదావరి, ప్రకాశం జిల్లాల్లో ఎస్సీ, ఎస్టీలపై అత్యాచారాలకు సంబంధించి ఎక్కువ కేసులు నమోదైన అంశంపై ప్రత్యేకంగా అధ్యయనం చేయాలని సీఎం సూచించారు. కేసుల సంఖ్యతో పాటు వాటి స్వభావం, కారణాలు, పరిష్కారానికి పడుతున్న సమయం వంటి అంశాలను పరిశీలించాలని స్పష్టం చేశారు. కేసుల పరిష్కారం వేగంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. బాధితులకు అందుతున్న పరిహారం సద్వినియోగం అయ్యేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పరిహారంతో పాటు హౌసింగ్ వంటి ఇతర ప్రయోజనాలను కూడా బాధితులకు త్వరితగతిన అందించాలని సూచించారు.

**ఎప్పటికప్పుడు జిల్లా, డివిజన్ స్థాయి సమావేశాలు**

జిల్లా స్థాయిలో నిర్వహించాల్సిన సమావేశాలు ఇంకా 131 పెండింగ్‌లో ఉండటంపై సీఎం చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇకపై జిల్లా కలెక్టర్లు తప్పనిసరిగా ఈ సమావేశాలను నిర్వహించాలని స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. జస్టిస్ పున్నయ్య కమిషన్ నివేదిక వెలువడి రెండున్నర దశాబ్దాలు పూర్తయిన నేపథ్యంలో అప్పటి పరిస్థితులు, ప్రస్తుతం వచ్చిన మార్పులను సమగ్రంగా అధ్యయనం చేయాలని ఆదేశించారు. గతంలో ఉన్నట్టుగా రెండు గ్లాసుల విధానం, దేవాలయాల్లోకి ప్రవేశం వంటి వివక్షలు ఇప్పుడు లేవని ..ఎస్సీ, ఎస్టీల్లో ఆర్థిక సాధికారత కల్పించడంతో పాటు ఆత్మవిశ్వాసం పెంచేలా అన్ని శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సమాజంలోని అన్ని వర్గాల భాగస్వామ్యంతో ఇంక్లూజివ్ గ్రోత్ సాధించేలా కృషి చేయాలని సీఎం సూచించారు. ఎస్సీ, ఎస్టీ ప్రాంతాల్లోని విద్యార్థుల విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం స్పష్టం చేశారు. విద్యార్థులను ఐఐటీ, ఐఐఎం వంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో ప్రవేశాలు పొందే స్థాయికి తీర్చిదిద్దాలని సూచించారు. రాష్ట్రంలో 5 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులు చదువుతున్న హాస్టళ్లను రెసిడెన్షియల్ స్కూళ్లుగా మార్చడం వల్ల మరింత ప్రయోజనం కలిగే అవకాశం ఉందని అన్నారు. రాష్ట్రంలోని విద్యాసంస్థల నుంచి కనీసం 5 నుంచి 10 శాతం మంది విద్యార్థులు ఉన్నత స్థాయి విద్యాసంస్థల్లో ప్రవేశాలు పొందేలా నాణ్యమైన విద్య అందించడంపై దృష్టి పెట్టాలని అన్నారు. ఇటువంటి మంచి అంశంపైనా కొన్ని పార్టీలు వివాదం సృష్టిస్తున్నాయి. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు చదువుకుని ప్రగతి సాధించకూడదన్న ఉద్దేశంతోనే వారు ఈ అంశాన్ని వివాదం చేస్తున్నారని ముఖ్యమంత్రి విమర్శించారు.

**ఫైనాన్స్ కార్పొరేషన్‌తో ఉపాధి కార్యక్రమాలు**

ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తోందని సంక్షేమ పథకాలలో లీకేజీలు లేకుండా చూస్తూ ఆయా నియోజకవర్గాన్ని ఓ మోడల్ గా అభివృద్ధి చేసేలా అంతా సమిష్టిగా పనిచేయాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. పీ4, ఎంబీకే 10'20 వంటి కార్యక్రమాలను సమర్థంగా వినియోగించుకుంటే ఎస్సీ, ఎస్టీల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపడతాయన్నారు. ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతిపై ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి పెట్టాలి. ఎస్సీ, ఎస్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా పెద్ద ఎత్తున ఉపాధి కార్యక్రమాలను చేపట్టాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో కాఫీ వంటి వాణిజ్య పంటలు, అటవీ ఉత్పత్తుల ద్వారా గిరిజనుల ఆదాయాలను పెంచే అవకాశాలను వినియోగించుకోవాలని వివరించారు.

## రూ.70 వేల కోట్ల పెట్టుబడి.. 7 వేల మందికి ఉపాధి

(మొదటి పేజీ తరువాయి)

అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. టీసీఎస్ సీఈఓ కె. కృతివాసన్, సీఓఓ ఆర్తి సుబ్రమణియన్, హైపర్‌వాల్ట్ అధ్యక్షుడు వి. రాజన్న, సీఈఓ, ఎండీ దీపేష్ నందా తదితరులు హాజరయ్యారు. అమెరికా నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఓపెన్‌ఏఐ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ ఉదయ్ రుద్రరాజు సమావేశంలో పాల్గొన్నారు.

**రూ.70 వేల కోట్ల పెట్టుబడి**

హైపర్‌వాల్ట్‌తో పాటు భాగస్వామ్య సంస్థలు ఈ ప్రాజెక్టు నిర్మాణం, నిర్వహణ కోసం దాదాపు రూ.70 వేల కోట్లు పెట్టుబడి పెట్టనున్నాయి. దీని ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 7 వేల ఉద్యోగాలు అందుబాటులోకి రానున్నాయి. ప్రపంచంలోని ప్రముఖ ఏఐ కంపెనీలు, హైపర్‌స్కేలర్లు, గ్లోబల్ ఎంటర్‌ప్రైజ్‌లకు అవసరమైన భారీ కంప్యూటింగ్ మౌలిక వసతులను ఈ క్యాంపస్ అందించనుంది. అధిక సామర్థ్యమున్న కంప్యూటింగ్ వ్యవస్థలు, లిక్విడ్ కూలింగ్ వంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో డేటా సెంటర్‌ను అభివృద్ధి చేయనున్నారు. గ్రీన్ ఎనర్జీ, వాటర్–న్యూట్రల్ డిజైన్‌తో పర్యా వరణ అనుకూలంగా క్యాంపస్‌ను తీర్చిదిద్దనున్నట్లు అధికారులు తెలిపారు.

**ఏఐ హబ్‌గా హైదరాబాద్**

ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణకే కాకుండా దేశానికి ఇది చారిత్రాత్మక ప్రాజెక్టు అని అన్నారు. ఏఐ విప్లవంలో హైదరాబాద్ ప్రపంచస్థాయిలో అగ్ర గామిగా ఎదుగుతోందని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఏఐ మోడ ల్స్, కంప్యూటింగ్ సామర్థ్యం కీలక ప్రజా మౌలిక వసతులుగా మారనున్న నేపథ్యంలో ఆ సామర్థ్యం తెలంగాణలోనే అందు బాటులోకి రావడం రాష్ట్రానికి గొప్ప ప్రయోజనమని చెప్పా రు. తెలంగాణలో భారీ పెట్టుబడులకు ముందుకొచ్చిన టీసీఎ స్ ప్రతినిధులను సీఎం అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. టీసీఎస్ తీసుకున్న నిర్ణయంతో తన కల నెరవేరిందని, ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి బలమైన పునాది పడిందని రేవంత్‌రెడ్డి అన్నారు.

**రైజింగ్ తెలంగాణకు కీలక ముందడుగు**

తెలంగాణ రైజింగ్ విజన్–2047 ప్రకారం రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యంలో ఈ ప్రాజెక్టు కీలక ముందడుగు అని సీఎం అభివర్ణించారు. భారీ పెట్టుబడితో ఏఐ, డేటా సెంటర్ల రంగాలతో పాటు విద్యుత్, కూలింగ్, నెట్‌వర్కింగ్, నిర్మాణం, ఇంజినీరింగ్, ఆపరేషన్స్ వంటి అనుబంధ రంగాల్లోనూ కొత్త అవకాశాలు ఏర్పడనున్నా యని తెలిపారు. ఈ ప్రాజెక్టు కోసం 2026 జనవరిలో దావోస్‌లో సీఎం రేవంత్‌రెడ్డి, టాటా సన్స్ చైర్మన్ ఎన్. చంద్రశేఖరన్ మధ్య జరిగిన సమావేశం నాంది పలికిందని ప్రభుత్వం తెలిపింది. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం, టీసీఎస్ ప్రతినిధుల మధ్య పలుమార్లు చర్చలు జరగడంతో కొద్ది నెలల్లోనే ప్రాజెక్టు కార్యరూపం దాల్చింది. దేశంలోని మరో ఐదు రాష్ట్రాల నుంచి పోటీ ఉన్నప్పటికీ తెలంగాణ ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును దక్కించుకుందని ప్రభుత్వం పేర్కొంది. ఈ ప్రాజెక్టుతో హైదరా బాద్‌ను గ్లోబల్ ఏఐ, డేటా సెంటర్ హబ్‌గా తీర్చిదిద్దాలన్న ప్రభుత్వ లక్ష్యానికి మరింత బలం చేకూరనుంది.

## 30శాతం కమీషన్ సర్కార్ ఇది

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

కాంగ్రెస్ ప్రభుత్వం... '30 శాతం కమీషన్ సర్కార్' అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ హయాంలో 15 శాతం కమీషన్లతో నిషేధిత జాబితా(22ఏ)లోని భూములను తొలగిస్తే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో 30 శాతం వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రైవేట్ పట్టా భూములను నిషేధిత జాబితాలో పెట్టడం వెనక ప్రభుత్వ దురుద్దేశం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. 22ఏ ద్వారా రైతుల భూములను అక్రమంగా నిషేధిత జాబితాలో చేర్చడాన్ని నిరసిస్తూ శనివారం ధర్నా చౌక్ వద్ద బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి నాయకత్వంలో మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాంచందర్‌రావు మాట్లాడుతూ 22ఏ అక్రమాలపై హైకోర్టు జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రజాపాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నేడు ప్రజాపీడనగా మారిందని కేంద్ర మంత్రి జీ కిషన్‌రెడ్డి విమర్శించారు. రాష్ట్రాన్ని 'రేవంత్ రెడ్డి–రాహుల్‌గాంధీ (ఆర్‌ఆర్) రియల్ ఎస్టేట్ కంపెనీ'గా మార్చేశారన్నారు. 22ఏ జాబితా, భూముల అమ్మకాలు, ప్రైవేట్ సెటిల్మెంట్లతో దోచుకున్న మొత్తాన్ని కాంగ్రెస్ అధిష్ఠానానికి కప్పం కడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ నేతలు, అధికారులు చేస్తున్న ప్రతి అక్రమం లక్షలాది బీజేపీ కార్యకర్తల సెల్ ఫోన్లలో సేవ్ అవుతోందని, 2029లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి పైసా లెక్క తేలుస్తామన్నారు. రాష్ట్రంలో కోటి ఎకరాలను 22ఏలో పెట్టి దోచుకుంటున్నారని మహేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. 22ఏ జాబితా నుంచి ఆస్తిని లేదా భూమిని తొలగించాలంటే 50 శాతం వాటా అడుగుతున్నారన్నారు. నిర్మల్ నియోజకవర్గంలోని కంజర గ్రామం మొత్తాన్ని 22ఏలో పెట్టారని, ఆ గ్రామస్థులు మహాధర్నాకు వచ్చారని తెలిపారు. రాహుల్, సోనియా గాంధీలకు సీఎం రేవంత్ రెడ్డి నెలకు400 కోట్లు పంపిస్తున్నారని ఎంపీ ఈటల రాజేందర్ ఆరోపించారు. పుప్పాలగూడలో 17 వేల కోట్ల విలువైన 134 ఎకరాల భూమిని మార్చేశారని, ఆ భూములు కొన్నవారిని కూడా వదిలిపెట్టేది లేదన్నారు. ఐపీఎస్, ఐఏఎస్ అధికారులు 'ఎస్ బాస్' అని పనిచేస్తే రాబోయే రోజుల్లో జైలు పాలవుతారని హెచ్చరించారు. కాంగ్రెస్‌లో ఒకర్ని మించి మరొకరు అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని ఎంపీ డీకే అరుణ విమర్శించారు. 22ఏను ఎత్తివేస్తున్నట్లు ప్రభుత్వం అసెంబ్లీలో ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ సర్కారు తరహాలోనే భూ దోపిడీకి పాల్పడుతోందని ఎంపీ లక్ష్మణ్ ఆరోపించారు. రైతులను, ఉపాధ్యాయులు, విద్యార్థులను రోడ్లపైకి తీసుకొచ్చినందుకు వెయ్యి రోజుల పాలన సంబరాలు జరుపుకుంటున్నారా అని ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ప్రశ్నించారు. నిషేధిత జాబితా నుంచి సీఎం రేవంత్ రెడ్డి ఇంటిని తొలగించినట్లే ప్రజల భూములను కూడా తొలగించాలని ఎంపీ రఘునందన్‌రావు డిమాండ్ చేశారు. 22ఏ సమస్యతో నష్టపోయిన ఒక బాధిత రైతు నిమ్మరసం అందించి మహేశ్వర్ రెడ్డితో దీక్ష విరమింపజేశారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 109
ఆదివారం
06 సెప్టెంబర్ 2026





## నేటి బాలులే రేపటి పౌరులు

### ఎంపిపిఎస్ ఆర్కెపురం ప్రధాన ఉపాధ్యాయురాలు - బి.కల్పన

సికింద్రాబాద్, సెప్టెంబర్ 05 (వార్త వేదిక సూర్య)

సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి మరియు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎంపిపిఎస్) ఆర్కెపురం లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులను సత్కరించి దీవెనలు పొందారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు బి.కల్పన మాట్లాడుతూ.. నేటి బాలలే రేపటి పౌరులని తెలిపారు. ఉపాధ్యాయులు అందరూ ఎల్లప్పుడూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడానికి కృషి చేస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సయ్యద్ రూహి, భారతి, టి.వర్షా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏర్వ సత్యనారాయణ, కోట శ్యామ్ పుట్టినరోజు వేడుకలు

రాజేంద్రనగర్, సెప్టెంబర్, 05 ( వార్త వేదిక సూర్య ) :





తెలంగాణ పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు ఏర్వ సత్యనారాయణ, క్రైమ్ మిర్రర్ విలేకరి కోట శ్యామ్ పుట్టినరోజు వేడుకలను పద్మశాలి కులబంధువులు, నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి వారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏర్వ సత్యనారాయణ, కోట శ్యామ్‌లను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించి, శుభాకాంక్షలు తెలిపిన పద్మశాలి కులబంధువులు, నాయకులు, మిత్రులు, కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఎస్. వెంకటేష్, కాశీగారి యాదగిరి, రాపోలు సత్యయ్య, సామల యాదయ్య, బండారి యాదగిరి, జగదీష్, దొంత రాజు, యంజాల మహేష్ రాజ్, చిరంజీవి, మునిగిపాటి విష్ణు, వీడెం రమేష్, ఏర్వ కుమారస్వామి, కుటుంబ సభ్యులు ఏర్వ నవీన్, ఏర్వ వందన తదితరులు పాల్గొన్నారు.

## నూతన వదువరులను ఆశీర్వాదించిన దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు,కేతావత్ బిల్యా నాయక్

దేవరకొండ సెప్టెంబర్ 5 (వార్తా వేదిక సూర్య):-



దేవరకొండ మండలం కొండ భీమనపల్లి గ్రామంలో దొంతునేని సంపతమ్మ ఫంక్షన్ హాల్ లో కొండ భీమనపల్లి గ్రామానికి చెందిన తొంగర్ ప్రతాప్ (మరదలు) మాండన్ సుస్మిత ఏ(ఎలక్ట్రిషన్) పవన్ సింగ్ గార్ల వివాహ కు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ

కార్యక్రమంలో మండల పార్టీ మాజీ అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి గారు, ఉప సర్పంచ్ కడారి వనిజ సైదులు యాదవ్ , గుండాల వెంకట్ యాదవ్, మాండన్ నారాయణ సింగ్, మాండన్ ధర్మేందర్ సింగ్, మాండన్ కిషన్ సింగ్, బీనమోని శివ యాదవ్, కడారి బిక్షమయ్య యాదవ్, కొప్పుల శివ గౌడ్, కడారి శివ యాదవ్, మాండన్ బన్నీ, సురకారం అంజి గౌడ్, కొప్పుల బన్నీ గౌడ్, దోమల రామ్ యాదవ్, చరణ్, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 05 (వార్త వేదిక సూర్య):

ఉపాధ్యాయుల సేవలను, త్యాగాలను స్మరించుకుంటూ సూరారంలోని నాలెడ్జ్ ఐకాన్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారత మాజీ రాష్ట్రపతి, మహోన్నత విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన ఈ వేడుకలు ఎంతో ఆనందోత్సాహాలతో పాటు భావోద్వేగంగా సాగాయి.

ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా విద్యార్థులే ఒకరోజు ఉపాధ్యాయులుగా మారి తరగతులను నిర్వహించడం నిలిచింది. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తరగతి గదుల్లోకి వెళ్లి, వివిధ అంశాలను ఎంతో ఆత్మవిశ్వాసంతో, చక్కగా వివరించారు. వారు పాఠాలను చాలా చక్కగా, అర్థమయ్యే విధంగా బోధించడంతో ఉపాధ్యాయులు వారిని అభినందించారు. ఉపాధ్యాయుల స్థానంలో నిలబడి పాఠాలు బోధించడం ద్వారా గురువుగా ఉండటం వెనుక ఉన్న బాధ్యత, సహనం, కృషిని విద్యార్థులు అనుభవించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు ఉపాధ్యాయుల పట్ల మరింత గౌరవాన్ని కలిగించింది.

ఈ సందర్భంగా విద్యార్థులు తమ ఉపాధ్యాయుల పట్ల గల ప్రేమ, గౌరవం కృతజ్ఞతలను వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, కరస్పాండెంట్ ఎం.వై. రాజేష్ కుమార్ ఆశీర్వాదాలను తీసుకున్నారు. తమకు అండగా నిలిచి, ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ప్రోత్సహించినందుకు ప్రధానోపాధ్యాయురాలు, కరస్పాండెంట్ ఎం.వై. రాజేష్ కుమార్ గారుకు విద్యార్థులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ ఎం.వై. రాజేష్ కుమార్ మాట్లాడుతూ "ఉపాధ్యాయుడు కేవలం పాఠాలను బోధించే వ్యక్తి కాదు... ఒక విద్యార్థి జీవితానికి దిశానిర్దేశం చేసే మార్గదర్శి.

ఒక మంచి ఉపాధ్యాయుడు అందించే జ్ఞానం, విలువలు మరియు ప్రోత్సాహం విద్యార్థి జీవితాన్ని జీవితాంతం ప్రభావితం చేస్తాయి. ఈరోజు మీరు ఉపాధ్యాయులుగా మారి తరగతులు నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉంది. ఉపాధ్యాయుల స్థానంలో నిలబడి వారి బాధ్యతను అర్థం చేసుకోవడం మీకు ఒక గొప్ప అనుభవం. భవిష్యత్తులో మీరు ఏ రంగంలో ఉన్నా, మీకు జ్ఞానాన్ని అందించిన గురువులను ఎప్పటికీ గౌరవించాలి" అని అన్నారు.

"ప్రతి విద్యార్థిలో ఒక మంచి భవిష్యత్తు దాగి ఉంది. ఆ భవిష్యత్తును వెలికి తీసే బాధ్యత ఉపాధ్యాయులది. విద్యతో పాటు సంస్కారం, క్రమశిక్షణ, మానవతా విలువలను నేర్చుకున్నప్పుడే విద్యార్థి సంపూర్ణ వ్యక్తిత్వాన్ని సాధిస్తాడు" అని ఆయన పేర్కొన్నారు. వేడుకల సందర్భంగా పాఠశాల ప్రాంగణం విద్యార్థుల సందడి, ఆనందం మరియు గురువుల పట్ల వారి ప్రేమాభిమానాలతో నిండిపోయింది. గురువు--శిష్యుల అనుబంధానికి ప్రతీకగా నిలిచిన ఈ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు అందరి హృదయాలను హత్తుకున్నాయి.

# భూ భారతి పేరుతో భూముల హక్కులను హరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



## భూముల హక్కుల పరిరక్షణ కోసం బీజేపీ నిరంతర పోరాటం చేస్తాం బీజేపీ సీనియర్ నాయకులు కాంచి మహేందర్

బాలానగర్, సెప్టెంబర్ 05 (వార్త వేదిక సూర్య) :

భూ భారతి పేరుతో పేదలు, మధ్యతరగతి ప్రజలు, రైతులకు చెందిన భూములను సెక్షన్ 22ఏ పరిధిలో చేర్చడాన్ని వ్యతిరేకిస్తూ తెలంగాణ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ వద్ద నిర్వహించిన 'ఛలో ఇందిరాపార్క్--మహా దీక్ష' కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కాంచి మహేందర్ పాల్గొన్నారు.

ప్రజల భూముల హక్కులను పరిరక్షించడంతో పాటు రైతులు, సామాన్య ప్రజల ప్రయోజనాలను కాపాడేందుకు బీజేపీ చేస్తున్న పోరాటానికి మద్దతుగా ఆయన ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు సంబంధించిన భూములపై హక్కులను కాపాడేందుకు బీజేపీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని కాంచి మహేందర్ పేర్కొన్నారు. పేదలు, రైతులు, మధ్యతరగతి కుటుంబాల భూ హక్కులకు భంగం కలగకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజల భూముల హక్కుల పరిరక్షణ కోసం బీజేపీ పోరాటం నిరంతరం కొనసాగుతుంది" అని ఆయన స్పష్టం చేశారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం దక్కడం అదృష్టం



## పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం: గడ్డమీది బాలరాజు

కూకట్ పల్లి, సెప్టెంబర్ 05 (వార్త వేదిక సూర్య) :

జగద్గిరిగుట్టలోని సంస్కృతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడ్డమీది బాలరాజుకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం లభించింది. శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాల్ అహ్మద్, జిల్లా విద్యాశాఖ అధికారి రేణుక చేతుల మీదుగా బాలరాజు ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా గుర్తింపు పొందడం తనకు ఎంతో గర్వకారణమని, అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. సామాన్య, మధ్య తరగతి కుటుంబాలు అధికంగా నివసించే ప్రాంతంలో తక్కువ ఫీజులతో పాఠశాలలను ఏర్పాటు చేసి విద్యను అందించడం తనకు ఎంతో సంతృప్తి నిస్తోందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో నాణ్యమైన ప్రైవేటు విద్య సామాన్య కుటుంబాలకు భారంగా మారుతున్న తరుణంలో, బడుగు బలహీన వర్గాల విద్యార్థుల స్తోమతకు అనుగుణంగా తక్కువ ఫీజులతో విద్యను అందించేందుకు తమ పాఠశాల ద్వారా కృషి చేస్తున్నామని చెప్పారు. విద్యాబోధనతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొంటున్నందుకు లభించిన గుర్తింపుగా ఈ పురస్కారాన్ని భావిస్తున్నానని పేర్కొన్నారు.

భవిష్యత్తులోనూ ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన విద్యార్థులకు నాణ్యమైన విద్యను మరింత చేరువ చేయడంతో పాటు, వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయడానికి కృషి చేస్తానని బాలరాజు స్పష్టం చేశారు. తన సేవలను గుర్తించి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి ఎంపికయ్యేలా చొరవ చూపిన జిల్లా ట్రస్మా, కుత్బుల్లాపూర్ ట్రపసా నాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు విద్యావేత్తలు, ఉపాధ్యాయులు బాలరాజును అభినందించారు



# నల్లగొండ



## నైపుణ్యాల సాధనతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు..

మొయినాబాద్, సెప్టెంబర్ 05, (వార్త వేదిక సూర్య)

నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు కెరీర్‌లో రాణించాలంటే కమ్యూనికేషన్ స్కిల్స్, నిరంతర సాధన, క్రమశిక్షణతో పాటు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని జేఎన్‌టీయూ మాజీ వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ కె. నరసింహారెడ్డి అన్నారు. మొయినాబాద్ మండలం చిల్కూరులోని అరిస్టాటిల్ పీజీ కళాశాలలో నూతన ఎంబీఏ విద్యార్థుల కోసం నిర్వహించిన ఓరియంటేషన్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశాభివృద్ధిలో సమర్థులైన నిర్వాహకుల పాత్ర కీలకమని, విద్యార్థులు అధ్యాపకులతో చర్చల్లో చురుకుగా పాల్గొని అభ్యసన సామర్థ్యాన్ని పెంచుకోవాలని సూచించారు. రిటైర్డ్ ప్రిన్సిపల్ లయన్ ఎం. నాగరాజు మాట్లాడుతూ కార్పొరేట్ రంగంలో రాణించేందుకు భావ వ్యక్తీకరణలో స్పష్టత, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, సామాజిక స్పృహ అవసరమన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎల్. శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కళాశాల విద్యా విజయాలు, వసతులను వివరించి, అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని నైపుణ్యం కలిగిన మేనేజర్లుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. పూర్వ విద్యార్థులు శ్రవంతి, వివేక్, అర్చన తమ కెరీర్ అనుభవాలను పంచుకుని, సాంకేతిక పరిజ్ఞానంతో పాటు వ్యక్తిగత క్రమశిక్షణ ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్న ఉత్తమ ఉపాధ్యాయుడు ఎ. మహేశ్వర్

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 05 ( వార్త వేదిక సూర్య ) :



విద్యార్థులకు పాఠ్యపుస్తకాల జ్ఞానంతో పాటు ఆహ్లాద కరమైన, ఆహ్వానించే పాఠశాల వాతావరణాన్ని అందించాలనే సంకల్పంతో పనిచేస్తున్న నేతాజీ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు ఎ. మహేశ్వర్కు రంగా రెడ్డి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించింది. ఉపాధ్యాయుడిగా తన బాధ్యతను కేవలం తరగతి గదికే పరిమితం చేయకుండా, పాఠశాల సమగ్ర అభివృద్ధికి మహేశ్వర్ విశేషంగా కృషి చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు పాఠశాల వాతావరణం సౌకర్యవంతంగా, ఆహ్లాద కరంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. పాఠశాల అభివృద్ధి కోసం వివిధ సంస్థల సహకారంతో పాటు స్థానిక పెద్దల సహాయాన్ని సమన్వయం చేసుకుని అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారు. ఫలితంగా ఒకప్పుడు సాధారణ స్థితిలో ఉన్న పాఠశాలను ఆకర్షణీయంగా, విద్యార్థులకు అనుకూలమైన వాతావరణంగా తీర్చిదిద్దడంలో విజయ వంతమ య్యారు .ఉపాధ్యాయుడి నిజమైన విజయం అవార్డులో కాదు.. తన విద్యార్థుల భవిష్యత్తులో ఉంటుంది" అనే స్ఫూర్తితో మహేశ్వర్ సాగిస్తున్న సేవలు పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాయి. ఆయన కృషిని గుర్తించి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందించడం పట్ల పాఠశాల పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు బి ప్రమీల ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రతి ఓటరు వివరాల ధ్రువీకరణే లక్ష్యం

### బిఆర్ఎస్ నాయకురాలు - మురారి స్మితా కోటేశ్ గౌడ్

సికింద్రాబాద్, సెప్టెంబర్ 05 (వార్త వేదిక సూర్య)



ప్రతి ఓటరు వివరాల ధ్రువీకరణే లక్ష్యమని బిఆర్ఎస్ పార్టీ మహిళ సీనియర్ నాయకురాలు మురారి స్మితా కోటేశ్ గౌడ్ తెలిపారు. మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్--ఎస్ఐఆర్)--2026 రెండో విడత కార్యక్రమంలో భాగంగా మురారి స్మితా కోటేశ్ గౌడ్ చురుకుగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో సమన్వయం చేసుకుంటూ, ఓటర్లకు అవసరమైన పత్రాల విషయంలో సహాయ సహకారాలు అందించారు. హియరింగ్ ఫారాలను సక్రమంగా పూర్తి చేసి సమర్పించే ప్రక్రియలో ప్రజలకు మార్గదర్శనం చేశారు. శనివారం సేకరించిన హియరింగ్ ఫారాలను తార్నాక డివిజన్ నాగార్జున కమ్యూనిటీ హాల్‌లో సంబంధిత అధికారులకు అందజేశారు. దీంతో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ మరింత సజావుగా, సమర్థవంతంగా కొనసాగేందుకు తమ వంతు సహకారం అందించారు. ఈ సందర్భంగా మురారి స్మితా కోటేశ్ గౌడ్ మాట్లాడుతూ..ప్రతి అర్హత కలిగిన పౌరుడి స్వరం ఓటరు జాబితాలో ప్రతిబింబించేలా, వారి ఎన్నికల వివరాలు సక్రమంగా ధ్రువీకరించబడేలా నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఓ అఖిల తదితరులు పాల్గొన్నారు.



# నాగర్‌కర్నూల్



## నూతన వధూవరులను ఆశీర్వదించిన వడ్త్య రమేష్, నేనావత్ రాంబాబు నాయక్

దేవరకొండ సెప్టెంబర్ 5 ( వార్తా వేదిక సూర్య):-

ఉమ్మడి దేవరకొండ మండల మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ గారి కుమార్తె వివాహ వేడుక కొండమల్లెపల్లి మండలం కె ఎం ఆర్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన బి ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గం నాయకులు వడ్త్య రమేష్

ఈ కార్యక్రమంలో పెద్దిశెట్టి సత్యం, బి ఆర్ ఎస్ సర్పంచ్ అభ్యర్థి శివ గౌడ్, లోకసాని తిరుపతయ్య, రామకృష్ణ ,ఘనపురం శంకర్ ,శ్రీను ,రవి,బాలు ,కోటేష్ , బీమా నాయక్,తదితరులు పాల్గొన్నారు

## వివిధ శుభ కార్యాల్లో పాల్గొన్న రమావత్ రవీంద్ర కుమార్ నాయక్, కేతావత్ బీల్యా నాయక్

దేవరకొండ సెప్టెంబర్ 5 (వార్తా వేదిక సూర్య ):-

దేవరకొండ లో గల సాయిరమ్య పంక్షన్ హాల్ లో తగుళ్ళ సైదులు --చైతన్య గారి వివాహం అలాగే కొండ భీమన పల్లి పంక్షన్ హాల్ లో మాండన్ లలిత బాయి, లక్ష్మణ్ సింగ్ గారి కూతురు సుస్మిత --పవన్ సింగ్ ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ నాయక్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బీల్యా నాయక్ ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి, కౌన్సిలర్ రూప్ల నాయక్,ముదిగొండ మాజీ సర్పంచ్ జయింద్ రెడ్డి, బారు శ్రీనివాస్ రెడ్డి, ఆంజనేయులు యాదవ్, గుండాల వెంకట్ యాదవ్,జైపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

గట్టుప్పల.సెప్టెంబర్ 5.వార్త వేదిక సూర్య:



గట్టుప్పల్ మండలంలోని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు.ఎంఈఓ అమృత దేవి ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.ఎంఈఓ మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమైందని, విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తూ వారి భావిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నామని జగన్నాథం,పిఆర్టియూ మండల అధ్యక్షులు ఓగోటి శంకర్,ఖుఖీ అద్యక్షులు ఐ రామకృష్ణ,ఖుఖూ అధ్యక్షులు +. నరసింహ, కార్యదర్శి శేఖర్ ౧ ౹ా౼ాఖ అధ్యక్షులు ఐ.నాగయ్య, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం రాజు , అఖిల మేడం బి. సైదులు, కొమురయ్య , తదితరులు పాల్గొన్నారు

## చింతకుంట్లలో ఘనంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

కొండమల్లేపల్లి సెప్టెంబర్ 5: వార్త వేదిక సూర్య:



నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లి మండలం చింతకుంట్ల గ్రామంలోని జిల్లా ఉన్నత పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు దామోదర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల సేవలను కొనియాడుతూ వారిని ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమానికి చింతకుంట్ల గ్రామ సర్పంచ్ కావటి వెంకటేష్, ప్రగతిశీల తల్లిదండ్రుల సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు గ్యార యాదగిరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని, సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు అందిస్తున్న సేవలు అభినందనీయమని ముఖ్య అతిథులు పేర్కొన్నారు. విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాలను బోధించడమే కాకుండా క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యత, ఉన్నత లక్ష్యాల వైపు నడిపించే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు.

అనంతరం పాఠశాల ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజిరెడ్డితో పాటు ఉపాధ్యాయులందరికీ పుష్పగుచ్చాలు అందజేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయుల సేవలను గుర్తించి సన్మానించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో చింతకుంట్ల ఉపసర్పంచ్ దాసరి బాలకృష్ణ, వార్డు సభ్యులు కలగొని రమేష్, ఏకుల వినోద్, ఏకుల మల్లమ్మ, గ్యార రాధిక గిరి, ఉపాధ్యాయులు లింగయ్య, వెంకటాచారి, గోపికృష్ణ, హేమలత, జానకమ్మ, నవనీత, గీత, ఝాన్సీ, పంది హరికృష్ణ, గ్రామ పాలకవర్గ సభ్యులు ఏకుల అంబేద్కర్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధులు వెంటనే విడుదల చేయాలి

**-జాబ్ క్యాలెండర్, యూత్ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలి**

**-1,000 రోజుల కాంగ్రెస్ పాలనపై విద్యార్థులు, యువత మహా నిరసన**

**-దేవరకొండలో భారీ ర్యాలీ, మహాధర్నాలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్**



దేవరకొండ సెప్టెంబర్ 5 ( వార్త వేదిక సూర్య )

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1,000 రోజులు పూర్తవుతున్నా విద్యార్థులు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తోందని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ఆరోపించారు. విద్యార్థులు, యువత సమస్యల పరిష్కారం కోసం శనివారం దేవరకొండ పట్టణంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల నుంచి ప్రారంభమైన ర్యాలీ బస్‌స్టాండ్ వరకు కొనసాగగా, అనంతరం అక్కడ మహాధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని మాట్లాడారు....కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు, విద్యార్థులకు తీవ్ర అన్యాయం చేస్తోందని ఆయన అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధులు విడుదల కాక వేలాది మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థుల చదువులు మధ్యలోనే ఆగిపోయే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగులకు ప్రభుత్వం రూ.8,832 కోట్లు బాకీ పడిందని, వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

కరోనా కష్టకాలంలోనూ బీఆర్ఎస్ ప్రభుత్వం ఏటా సుమారు రూ.2 వేల కోట్లను ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం ఖర్చు చేసిందని, పదేళ్లలో సుమారు రూ.20 వేల కోట్లు వెచ్చించి పేద విద్యార్థులకు ఉన్నత విద్య అందేలా చర్యలు తీసుకుందని రవీంద్ర కుమార్ పేర్కొన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన ఫీజు బకాయిలను సైతం బీఆర్ఎస్ ప్రభుత్వమే చెల్లించిందని అన్నారు. నేడు ఫీజులు అందక రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రైవేట్ డిగ్రీ కాలేజీలు మూతపడే పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు.విద్యాశాఖ మంత్రిగా ఉన్న సమయంలో రాష్ట్రంలో విద్యా ప్రమాణాలు పెంచామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పడం హాస్యాస్పదమని రవీంద్ర కుమార్ అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు మూసివేయడం, గురుకులాల్లో విద్యార్థుల సమస్యలు, మరణాలు చోటుచేసుకోవడం, విద్యార్థులు తమ సమస్యల పరిష్కారం కోసం రోడ్లపైకి రావడం విద్యా ప్రమాణాల పెంపునకు నిదర్శనమా అని ప్రశ్నించారు. విద్యా సంవత్సరం ప్రారంభమై నెలలు గడుస్తున్నా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కనీసం యూనిఫాంలు కూడా సకాలంలో అందించలేని పరిస్థితి నెలకొందని విమర్శించారు.పాలిటెక్నిక్ విద్యార్థులు తమ సమస్యల పరిష్కారం కోసం ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. పాలిటెక్నిక్ విద్యార్థులకు సమస్యగా మారిన జీవో నంబర్ 97ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేవలం రూ.5 వేల ఫీజుతో మూడేళ్లలో పూర్తయ్యే పాలిటెక్నిక్ విద్యను స్కిల్ యూనివర్సిటీ, పీపీపీ మోడల్ పేరుతో ప్రైవేటుపరం చేసే ప్రయత్నాలను ప్రభుత్వం విరమించుకోవాలని అన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని పేర్కొన్నారు.

ఉస్మానియా యూనివర్సిటీకి రూ.1,000 కోట్లు ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చినా ఇప్పటి వరకు అమలు చేయలేదని రవీంద్ర కుమార్ అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పాలిటెక్నిక్ విద్యను ప్రోత్సహించడంతో పాటు ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకున్నామని గుర్తుచేశారు.ఉద్యోగాల విషయంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను మభ్యపెడుతోందని రవీంద్ర కుమార్ విమర్శించారు. మొదటి ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి, ఖాళీల వివరాలు కూడా స్పష్టంగా లేని జాబ్ క్యాలెండర్‌ను అసెంబ్లీలో విడుదల చేశారని, అది జాబ్ క్యాలెండర్ కాదు.. జాబ్‌లెస్ క్యాలెండర్ అని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 1.62 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు సుమారు 16--17 వేల ఉద్యోగాలకే పరిమితమైందని ఆరోపించారు.కేసీఆర్ ప్రభుత్వం ఉన్న సమయంలోనే గ్రూప్-1 నోటిఫికేషన్ ఇచ్చామని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులను మభ్యపెడుతోందని అన్నారు. ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు నెలకు రూ.4,000 నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 1,000 రోజులు పూర్తయినా ఒక్క నిరుద్యోగికైనా ఆ భృతి అందించిందా అని ప్రశ్నించారు. ఆడపిల్లలకు స్కూటీలు ఇస్తామని, మహిళలకు నెలకు రూ.2,500, అవ్వాతాతలకు రూ.4,000 పెన్షన్, పెళ్లికి తులం బంగారం ఇస్తామని ఇచ్చిన హామీల పరిస్థితి ఏమైందని నిలదీశారు.జాబ్ క్యాలెండర్, యూత్ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అశోక్‌నగర్, దిల్‌సుఖ్‌నగర్, సరూర్‌నగర్ ప్రాంతాల్లోని నిరుద్యోగులతో సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ చర్చకు సిద్ధమా అని రవీంద్ర కుమార్ సవాల్ విసిరారు.

కాంగ్రెస్ నాయకులు కేసీఆర్ రాజీనామా చేయాలని రోడ్లపై ర్యాలీలు చేయడం కాదని, దమ్ముంటే ఎన్నికల హామీల అమలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, నిరుద్యోగ భృతి కోసం సీఎం రేవంత్ రెడ్డి ఇంటి ముందు ర్యాలీలు నిర్వహించాలని అన్నారు.ఆరు గ్యారెంటీల అమలులో పూర్తిగా విఫలమైన సీఎం రేవంత్ రెడ్డి నైతిక బాధ్యత వహిస్తూ తన పదవికి రాజీనామా చేయాలని రమావత్ రవీంద్ర కుమార్ డిమాండ్ చేశారు. విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నిరుద్యోగ భృతి, ఉద్యోగాల భర్తీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధుల విడుదలతో పాటు విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని తెలిపారు.గద్దెనెక్కి 1,000 రోజులైనా నిరుద్యోగ భృతి ఇవ్వకుండా నిరుద్యోగులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎక్కడికక్కడ గల్లా పట్టి నిలదీయాలని ఆయన విద్యార్థులు, యువతకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్, పల్లా ప్రవీణ్ రెడ్డి, మండల అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి, బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు, బీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ, ఇస్లావత్ అభిషేక్, మండల అధ్యక్షులు పాత్లవత్ లక్ష్మణ్, కౌన్సిలర్లు పొట్ట మురళి, పొట్ట మధు, సర్పంచులు హరికృష్ణ, కిషన్, వెంకటేష్, ఇలియాస్ పటేల్, వాజిద్ పాషా, ముదిగొండ హరిదాస్, షేక్ జమీర్ బాబా, సయ్యద్, షేక్ ఇస్మాయిల్,పగిడిమర్రి సతీష్,ఎర్ర విజయ్, పుణ్యమూర్తి లింగం,పంది హరికృష్ణ,మూడవత్ రుప్లా, చాట్ల ప్రశాంత్, కొమ్ము ఉదయ్, తరి గోవర్ధన్, బత్తుల ఆంజనేయులు, అశోక్,శివ,అనిల్,తదితరులు పాల్గొన్నారు

# వడ్త్య రమేష్ ఆధ్వర్యంలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్

దేవరకొండ సెప్టెంబర్ 5 (వార్తా వేదిక సూర్య ):-

నల్లగొండ జిల్లా చందంపేట మండలం పోలేపల్లి ఎక్స్ రోడ్డు వద్ద శనివారం నాడు వాడితో రమేష్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహించినారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ ఈ దేవరకొండ నియోజకవర్గం చిన్నంపేట మండలం మారుమూల ప్రాంతంలో అనేకమంది వ్యాధులకు మందులు లేక బాధపడుతున్న వారిని ఆదుకోవాలని ఉద్దేశంతో ఈ ప్రాంతంలో హెల్త్ క్యాంప్ ను నిర్వహించాలని ఆలోచన వచ్చి వారికి సేవ చేయాలనే ఉద్దేశంతో ఈ క్యాంపు నిర్వహించడం జరిగినది చందంపేట మండల పిసిసి సభ్యులు పిఎసిఎస్ చైర్మన్ జ్వాల నరసింహ రెడ్డి బి.ఆర్.ఎస్ పార్టీ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ ఉమ్మడి చందంపేట మండలం మాజీ ఎంపీపీ లోకసాని తిరుపతయ్య డిండి మండలం మాజీ జడ్పీటీసీ సభ్యులు రాఘవ చారి మాజీ జడ్పీటీసీ సలహా దారులు మోహన్ కృష్ణ చందంపేట మండలం మాజీ ఎంపీపీ నున్సవాత్ పార్వతీ - చందు నాయక్ పోలేపల్లి సర్పంచ్ శ్రీను పార్వతీ దేవి హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యకులు హరీష్ వంగలహెల్పింగ్ హ్యాండ్స్ అధ్యకులు ఆర్ కె దేవరకొండ నియోజకవర్గం పోలేపల్లి ఒ రోడ్డు వద్ద బి ఆర్ ఎస్ పార్టీ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా హెల్త్ క్యాంప్ ట మహిళకు ఉచిత రొమ్ము క్యాన్సర్లు పరీక్ష కేంద్రముఉః ఈ రోజు నిర్వహించడం జరిగింది



ఈ కార్యక్రమంనికి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ఈ కార్యక్రమంనికి ప్రారంభించారువారినీ బి .ఆర్.ఎస్ పార్టీ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో నాయకులు పోలేపల్లి మాజీ సర్పంచ్ మహేష్, నోముల మహేష్, అజ్మాపురం మాజీ సర్పంచ్ రామకృష్ణ, జవహర్ లాల్, ఘనపురం శంకర్, నరసింహ, విజయ్, బాలాజీ, అరుణ్, వెంకటేష్, కోటేష్ హరిబాబు, జగన్, శరత్, శ్రీను, వెంకులు, తిరుపతి రెడ్డి, దినేష్, ఉప సర్పంచ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు



## గుర్రంపోడు కె.జి.బి.వి స్పెషల్ ఆఫీసర్ డి. విజయ శ్రీ కి ఘన సన్మానం

నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 5 (వార్తా వేదిక సూర్య )

టీచర్స్ డే సందర్భంగా గుర్రంపోడు కె.జి.బి.వి స్పెషల్ ఆఫీసర్ డి. విజయ శ్రీ కి విద్యా రంగం లో తను చేసిన విశిష్ట సేవలకు గాను ఉత్తమ ఉపాధ్యాయురాలుగా గుర్తించి, మండల విద్యాధికారి ఆధ్వర్యం లో ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రశంసా పత్రాన్ని ఆమెకు అందుకున్నారు.

## మహిళా శక్తి సంఘాల ఆధ్వర్యంలో సోలార్ యూనిట్లకు భూమిపూజ

సెప్టెంబర్ 05వనపర్తి( వార్తా వేదిక సూర్య ) :



మంత్రులు డాక్టర్ సీతక్క , జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి కొల్లాపూర్ మండల పరిధిలోని అంకిరావుపల్లి, సింగోటం గ్రామాల పరిధిలో ఇందిరా మహిళా శక్తి సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న రెండు,800 కిలోవాట్ల (11 కేవీ) సోలార్ యూనిట్ల నిర్మాణ పనులకు మంత్రులు సీతక్క, జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ లతో కలిసి భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు. మహిళా సంఘాలఆధ్వర్యంలోచేపడుతున్న ఈ సోలార్ యూనిట్ల ద్వారా మహిళా సంఘాలకు ఆర్థికంగా మరింత బలోపేతం కల్పించడంతో పాటు, స్వయం ఉపాధి మరియు ఆదాయ మార్గాలను పెంపొందించేలా ,గ్రామీణ ప్రాంతాల్లో మహిళల ఆర్థిక సాధికారతకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని మంత్రులు తెలిపారు. అంతకుముందుఅంకిరావుపల్లి గ్రామంలో రూ.17.78 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న హ్యామ్ రోడ్ల నిర్మాణ పనులకు రాష్ట్ర మంత్రులు, ఎంపీ, జిల్లా కలెక్టర్ శంకుస్థాపన చేశారు

# మహిళల ఆర్థిక స్వావలంబనే ప్రభుత్వ లక్ష్యం

**మహిళలకు వివిధ రంగాల్లో వ్యాపారాలు, స్వయం ఉపాధి అవకాశాలు మంత్రి సీతక్క**

నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 05 (వార్త వేదిక సూర్య ) :

నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజక వర్గ పరిధిలోని పెద్ద కొత్తపల్లి, కొల్లాపూర్ మండలాల పరిధిలో వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపనలు రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి, జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ లతో కలిసి రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళ శిశు సంక్షేమ శాఖల మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క రోడ్డు, సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు పనులను శంకుస్థాపన చేశారు.

అనంతరం కొల్లాపూర్ పట్టణ కేంద్రంలోని రాజా గారి బంగ్లా ఆవరణలో 1000 రోజు ప్రజా ప్రభుత్వం పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి సీతక్క మాట్లాడుతూ మహిళలకు నిరంతరం పని కల్పించేలా ప్రభుత్వ కార్యక్రమాల్లో వారికి ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల చిన్నారుల యూనిఫాంలు, పాఠశాల విద్యార్థుల యూనిఫాంలు తదితర పనులను మహిళా సంఘాల సభ్యులకు అప్పగిస్తూ వారికి ఉపాధి కల్పిస్తున్నామని,ఈ విధంగా మహిళా సంఘాల సభ్యులకు స్థిరమైన ఆదాయ మార్గాలను అందుబాటులోకి తీసుకువస్తున్నామని వివరించారు.

మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి కొనుగోలు కార్యక్రమం ద్వారా ఖరీఫ్ సీజన్‌లో రూ.2.53 కోట్ల మేర కమిషన్ ఆదాయం మహిళా సంఘాలకు లభించిందని మంత్రి సీతక్క తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో మహిళా సంఘాలను భాగస్వాములను చేయడం ద్వారా వారికి ఉపాధితో పాటు ఆదాయ అవకాశాలను కూడా కల్పిస్తున్నామని చెప్పారు.

ప్రతి మహిళ ఏదో ఒక వ్యాపారం లేదా స్వయం ఉపాధి కార్యక్రమంలో భాగస్వామి కావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. మహిళలు ఇంటి పరిధికే పరిమితం కాకుండా బయటకు వచ్చి ఆర్థిక కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొని తమ కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలవాలని సూచించారు.

మహిళా సంఘాలకు సోలార్ విద్యుత్ యూనిట్లను ఏర్పాటు చేసే అవకాశాలను కల్పిస్తున్నామని మంత్రి తెలిపారు. ఉత్పత్తి చేసిన విద్యుత్తును స్వయంగా వినియోగించుకోవడంతో పాటు మిగులు విద్యుత్తును విక్రయించడం ద్వారా మహిళా సంఘాలకు నెలకు రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు ఆదాయం సమకూరే అవకాశం ఉందన్నారు.

మహిళ ఆర్థికంగా, సామాజికంగా సంతోషంగా ఉంటే కుటుంబం బలోపేతం అవుతుందని, కుటుంబాలు బాగుంటే గ్రామాలు, తద్వారా రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని మంత్రి సీతక్క తెలిపారు. మహిళల సంక్షేమం, సాధికారతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు.

మహిళా సంఘాల సమావేశాలు, కార్యకలాపాల నిర్వహణకు గతంలో సరైన వసతులు లేక ఇబ్బందులు ఎదురయ్యేవని మంత్రి గుర్తుచేశారు. ప్రస్తుతం మహిళా సంఘాలకు ప్రత్యేకంగా ఇందిర మహిళా శక్తి భవనాలు నిర్మించి అందుబాటులోకి తీసుకువస్తున్నామని తెలిపారు.

మహిళా సంఘాలు తమ సమావేశాలను, కార్యక్రమాలను సొంత భవనాల్లో నిర్వహించుకునేలా మౌలిక వసతులు కల్పిస్తున్నామని చెప్పారు. జిల్లా కేంద్రంలో సుమారు రూ.6 కోట్ల వ్యయంతో ఇందిర మహిళా శక్తి భవనం, జిల్లా కార్యాలయాన్ని నిర్మిస్తున్నట్లు మంత్రి వివరించారు.

మహిళలు ఉద్యోగ, ఉపాధి, వ్యాపార అవకాశాలను సద్వినియోగం చేసుకునేందుకు రవాణా సౌకర్యం కూడా కీలకమని మంత్రి సీతక్క అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని అమలు చేసినట్లు గుర్తుచేశారు.

మహిళలు ఆర్థికంగా స్వతంత్రంగా ఎదగడంతో పాటు సామాజికంగా, రాజకీయంగా అన్ని రంగాల్లో ముందుకు రావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. మహిళా సంఘాలను బలోపేతం చేసి, వారికి నిరంతర ఆదాయ మార్గాలు కల్పించడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని సీతక్క తెలిపారు.

రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.... కొల్లాపూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో సమగ్రంగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనతో పాటు రైతులు, మహిళలు, పేదలు, విద్యార్థులు, కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం సమ ప్రాధాన్యత ఇస్తోందని,

తెలంగాణ ప్రజల దశాబ్దాల ఆకాంక్షను గౌరవిస్తూ సోనియా గాంధీ నేతృత్వంలోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు నిర్ణయం తీసుకుందని మంత్రి గుర్తుచేశారు. ప్రజల ఆశీర్వాదంతో ప్రజా ప్రభుత్వానికి మరోసారి అవకాశం లభించిందని, ప్రజా సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్ పరిధిలోని రహదారుల అభివృద్ధికి సుమారు రూ.500 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు. అదనంగా మరో రూ.100 కోట్లతో రహదారుల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో విద్యుత్ సరఫరాను మరింత మెరుగుపరిచేందుకు సుమారు రూ.50 కోట్లతో విద్యుత్ సంబంధిత పనులు కొనసాగుతున్నాయని మంత్రి వివరించారు.

## బాల్య మిత్రులతో ఆత్మీయ సమ్మేళనం

నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 05 ( వార్త వేదిక సూర్య ) :

నాగర్ కర్నూల్ పట్టణంలోని నేషనల్ హై స్కూల్ నందు 1972 ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనము ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సమావేశంలో నేషనల్ హై స్కూల్ కరస్పాండెంట్ అబ్దుల్లా ఖాన్ మాట్లాడుతూ మనిషి జీవితానికి ఆత్మీయ సమ్మేళనాలు ఎంతగానో ఉపయోగకరమని నేడు మానవ జీవితం అనేక బాధ్యతలతో కూడుకున్నదని, దీనితో మానసిక సంఘర్షణలకు గురవుతు నిరాశ నిస్పృహ లకు లోనవుతున్నారని అటువంటి సందర్భంలో తమ బాల్య మిత్రులతో కలిసి చదివిన పాఠశాల జ్ఞాపకాలను పంచుకోవడంతో కొంత ఊరట లభిస్తుందని ఆయన అన్నారు. 55 సంవత్సరాల తర్వాత తాము చదివిన పాఠశాలను మరవకుండా పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకోవడం సంతోషిదాయకమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తమకు చదువు చెప్పిన గురువులు సాంబయ్య, సుందరాచారి, అబ్దుల్లా ఖాన్, హఫీస్ ఖాన్ లను తోపాటు జాతీయ విద్యా సంఘ సభ్యులు జీ.వీ. సుబ్బారావు, మునీంద్రనాథ్, శ్రీధర్,ప్రస్తుత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవి, వహీద్ ఖాన్, విశ్వేశ్వరయ్య, మురళీధర్ రావు, ఆర్. సత్యములను సత్కరించారు. సమావేశ అనంతరం పాఠశాల విద్యార్థులకు బ్యాగులు మరియు క్రీడా సామాగ్రి పంపిణీ చేశారు. ఈ సమావేశానికి రఘుపతి అధ్యక్షత వహించగా కపిలవాయి అశోక్ బాబు, ఎస్. రామ్ చంద్రరావు, ఇమాముద్దీన్, బొడ్డు చంద్రశేఖర్, రవీందర్ రెడ్డి, లక్ష్మయ్య, ప్రసాద్ రావు, సీతా, నవనీత, జెసిక, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 108
ఆదివారం
06 సెప్టెంబర్ 2026

# పేదలు, సమాజంలోని అన్ని వర్గాల ప్రజల కోసం ప్రజా పాలన

## కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసేందుకు కృషి

### రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి



నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 5 (వార్తా వేదిక సూర్య ) ప్రజా పాలన పేదలు, సమాజంలోని అన్ని వర్గాల ప్రజల కోసం పనిచేస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అన్నారు. శనివారం అయన నల్గొండ జిల్లా, నకిరేకల్ మున్సిపాలిటీలో 344.92 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టే వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. హెలికాప్టర్ ద్వారా నకిరేకల్ చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కి వివిఎం పాఠశాలలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పుష్పగుచ్చాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం 32 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన 100 పడకల ప్రాంతీయ వైద్యశాలను ముఖ్యమంత్రి ప్రారంభించారు. కాన్వాయ్ ద్వారా ప్రజలకు అభివాదం చేస్తూ ముఖ్యమంత్రి రాజీవ్ గాంధీ మినీ స్టేడియం చేరుకున్నారు. అక్కడ 200 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణానికి, 45.6 కోట్ల రూపాయల వ్యయంతో నకిరేకల్ – గురజాల రోడ్డు నుండి భైరవుని బండ వరకు, భైరవుని బండ నుండి అమ్మనబోలు రోడ్డు, అమ్మనబోలు నుండి రామంజపురం రోడ్డు నిర్మాణాలకు 20 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సమీకృత మండల కార్యాలయాల సముదాయానికి ,

9.85 కోట్ల రూపాయల వ్యయంతో నకిరేకల్ మున్సిపాలిటీలో నిర్మించనున్న తెలంగాణ పబ్లిక్ స్కూల్ కు , కోటి 10 లక్షల రూపాయల వ్యయంతో నకిరేకల్ మున్సిపాలిటీలో నిర్మించనున్న ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. 2.74 కోట్ల రూపాయల వ్యయంతో కేతేపల్లి మండలం, గుడిపల్లి లో నిర్మించిన 33/11 కెవి సబ్‌స్టేషన్ ను ప్రారంభించారు. అంతేకాక 3.63 కోట్ల రూపాయల వ్యయంతో యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం, మునిపాములలో నిర్మించనున్న 33/11 కెవి సబ్ స్టేషన్ కు శంకుస్థాపన చేయగా, 17.5 కోట్ల రూపాయల వ్యయంతో నకిరేకల్ మున్సిపాలిటీలో పాత ఎన్ హెచ్ -9 రహదారి విస్తరణ, పటిష్టపరిచే పనులు ప్రారంభించారు. 6.25 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న నకిరేకల్ మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణానికి అలాగే 6.25 కోట్ల రూపాయల వ్యయంతో చిట్యాల లో నిర్మించనున్న చిట్యాల మున్సిపాలిటీ కార్యాలయ భవనానికి శంకుస్థాపన చేశారు.

అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. తమ 30 నెలల ప్రజా పాలన కాలంలో రైతుల సంక్షేమం కోసం లక్ష 70 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం రుణమాఫీ చేస్తామని చేయలేదని, చివరి విడత రైతు భరోసా కూడా ఇవ్వలేదని ,తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 25 లక్షల 30 వేల మంది రైతులకు 20,617 కోట్ల రూపాయలు రెండు లక్షల చొప్పున రుణమాఫీ చేశామన్నారు. రైతు భరోసా కింద గడచిన 32 నెలల కాలంలో 36 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాలలో జమ చేశామని తెలిపారు. రైతులకు 15 వేల కోట్లు ఉచిత విద్యుత్ పై ఖర్చు చేశామని చెప్పారు. ఆడబిడ్డలను ఆర్థికంగా వారి కాళ్లపై వారిని నిలబెట్టేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తున్నదని, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసేందుకు కృషి చేస్తున్నామని, ఇందులో భాగంగా అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు సౌకర్యాన్ని కలగజేసి 11 వేల కోట్ల రూపాయలు ఆర్టీసీకి చెల్లించినట్లు తెలిపారు. స్వయం సహాయక మహిళా సంఘాలకు సోలార్ విద్యుత్తు ప్లాంట్లు, పెట్రోల్ బంకులు ఏర్పాటు చేశామని, హైదరాబాద్లో హైటెక్ సిటీ, శిల్పారామం వద్ద 1000 కోట్ల రూపాయల విలువచేసే మూడున్నర ఎకరాల స్థలంలో ఇందిరా మహిళా శక్తి ఉత్పత్తులు అమ్ముకునే అవకాశం కల్పించామన్నారు. 30 నెలల్లో 60 వేల కోట్ల రూపాయల బ్యాంకు రుణాలను మహిళలకు ఇచ్చామని, మహిళలకు క్యాంటీన్ల నిర్వహణ, పెట్రోల్ బంకులు, విద్యార్థుల యూనిఫార్మ్ కుట్టడం, అమ్మ ఆదర్శ పాఠశాల పనులు, పాఠశాలలో వంట వండే పనిని ఇప్పించినట్లు తెలిపారు. రాష్ట్రంలోని 67 లక్షల స్వయం సహాయక మహిళా సంఘాలకు ఆర్థికంగా అండగా నిలబడినట్లు వెల్లడించారు. యువత సంక్షేమంలో భాగంగా అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరమే 72,000 మందికి ఉద్యోగాలు ఇచ్చామని, తెలంగాణ ఉద్యమంలో పాల్గొని ప్రాణాలు కోల్పోయిన శ్రీకాంతచారి తల్లి శంకరమ్మ కు మహిళా కమిషన్ సభ్యురాలుగా పదవి ఇచ్చామని, అలాగే అన్ని వర్గాల ప్రతినిధులకు ఎమ్మెల్సీ పదవులు ఇచ్చామని, ప్రజా పాలన పేదలు, ఆడబిడ్డలు, తెలంగాణ ఉద్యమకారులు, విద్యార్థులు, యువత, సమాజంలో అన్ని వర్గాల కోసం అని చెప్పారు. మూడు కోట్ల 40 లక్షల మందికి సన్న బియ్యం ఇస్తున్నామని, కోటి 60 లక్షల మందికి రేషన్ కార్డులు ఇచ్చామని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి డిఆర్డిఏ ఆధ్వర్యంలో స్వయం సహాయక మహిళా సంఘాలకు స్త్రీ నిధి కింద 108 కోట్ల,36 లక్షల 27 వేల రూపాయల చెక్కును అందజేశారు. అంతేకాక మెప్మా మహిళలకు 43 కోట్ల 49 లక్షలు రూపాయల రుణాల చెక్కును అందించారు. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన బ్రాహ్మణ వెల్లెములను పూర్తి చేశామని, ఐటిపాముల లిఫ్ట్ ఇరిగేషన్ వేగవంతం చేసి పూర్తి చేస్తామని, ఎంఆర్పి ఎస్ఎల్బీసీ హైలెవెల్ కెనాల్ పనులను సంవత్సరంలోపు పూర్తి చేస్తామని, ధర్మారెడ్డి కాలువ, పిల్లాయిపల్లి కాలువ,బునియదిగాని కాలువ లు పూర్తి చేస్తామని, మూసి ఆయకట్టుకు సంపూర్ణంగా నీళ్లు వచ్చేలా చేస్తామని ,ఎస్ఎల్బీ సి టన్నెల్ పనులను 2028 లోపు పూర్తి చేస్తామని, అలాగే డిండి ప్రాజెక్టు పూర్తి చేస్తేమని, అడిగిన వారందరి రేషన్ కార్డు ఇవ్వడమే కాకుండా 6 కేజీల సన్నబియ్యమిస్తున్నమని తెలిపారు. జిల్లా ఇన్చార్జి మంత్రి, ఎస్సీ అభివృద్ధి శాఖల మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ ,ఎస్టీ ,బీసీ విద్యార్థులు ఉన్నత స్థాయిలో చదువుకోవాలనే ఉద్దేశంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు, తెలంగాణ పబ్లిక్ స్కూల్లు, పాఠశాలల్లో మెరుగైన వసతులను కల్పిస్తున్నదని తెలిపారు. ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. తమది పేదల ప్రభుత్వమని, సర్వాయి పాపన్న విగ్రహాన్ని పెట్టించామని, గద్దర్ అవార్డులు ప్రకటించామని,అందెశ్రీ రచించిన పాటకు గౌరవం కల్పించామని, తమ ప్రభుత్వం విద్య, వైద్యం పట్ల చూపిస్తున్న చొరవ చిన్నది కాదని అన్నారు. భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడారు. సమావేశానికి అధ్యక్షత వహించిన ప్రభుత్వ విప్ ,నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ వెయ్యి రోజుల ప్రజా పాలన లో విద్య, వైద్యం, సాగునీటి ప్రాజెక్టులను కొనసాగిస్తున్నామని, అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని, రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి నేతృత్వంలో అందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్నట్లు తెలిపారు.

" వెయ్యి రోజుల ప్రజా పాలన ప్రగతి సభ "పేరుతో నిర్వహించిన ఈ సమావేశానికి రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ప్రభుత్వ విప్ ,ఎం ఎల్ ఏ బీర్ల ఐలయ్య,ఎం ఎల్ సి లు నెల్లికంటి సత్యం,శంకర్ నాయక్, మునుగోడుఎం ఎల్ ఏ కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి,తుంగతుర్తి ఎం ఎల్ ఏ మందుల సామేలు,భువనగిరి ఎం ఎల్ ఏ కుంభం అనిల్ కుమార్ రెడ్డి ,నాగార్జున సాగర్ ఎం ఎల్ ఏ కుందూరు జయవీర్ రెడ్డి,మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మా రెడ్డి,దేవరకొండ శాసన సభ్యులు బాలు నాయక్,

జిల్లా కలెక్టర్ బి.చంద్ర శేఖర్,ఎస్ పి శరత్ చంద్ర పవర్, ఇతర అధికారులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



మహబూబ్‌నగర్



## కక్షిదారులకు శుభవార్త సెప్టెంబర్ 12న 3వ జాతీయ లోక్ అదాలత్

### ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి మరియు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ డి.రమాకాంత్

నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 5 ( వార్త వేదిక సూర్య ) : దీర్ఘకాలిక న్యాయ వివాదాలను సామరస్యంగా పరిష్కరించుకోవడానికి తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ కక్షిదారులకు ఒక అద్భుతమైన అవకాశాన్ని కల్పిస్తోంది. కోర్టుల చుట్టూ తిరిగే శ్రమను తగ్గించి, రాజీ మార్గంలో ప్రశాంత జీవితాన్ని సొంతం చేసుకునేందుకు 2026 సెప్టెంబర్ 12వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని న్యాయస్థాన సముదాయాలలో 3వ జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడుతుంది.

రాజీ అనేది కేవలం వివాదాలకు ముగింపు మాత్రమే కాదని, అది ప్రశాంతమైన మరియు సుఖవంతమైన జీవితానికి వేసే బలమైన పునాది అని తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ హైదరాబాద్ మెంబర్ సెక్రటరీ సిహెచ్. పంచాక్షరి స్పష్టం చేశారు. కక్షిదారులు తమ భేదాభిప్రాయాలను పక్కనపెట్టి పరస్పర అంగీకారంతో ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

ఈ కార్యక్రమం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ జరిగిన సమావేశంలో పలువురు ప్రముఖ న్యాయమూర్తులు పాల్గొన్నారు. ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి మరియు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ డి. రమాకాంత్, స్పెషల్ సెషన్స్ జడ్జి నసీం సుల్తానా, డీఎల్ఎస్ఏ సెక్రటరీ నిహారిక, సీనియర్ సివిల్ జడ్జి గోపిక నాగ శ్రావ్య, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శృతి దూత తదితరులు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.

సత్వర న్యాయం, శాంతియుత పరిష్కారం కోరుకునే వారికి ఈ లోక్ అదాలత్ ఒక చక్కటి వేదిక అని న్యాయపరమైన చిక్కుల నుండి బయటపడి ప్రశాంతమైన జీవితం వైపు అడుగులు వేసేందుకు కక్షిదారులు ఈ అవకాశాన్ని తప్పక వినియోగించుకోవాలి అని వారు కోరారు.

## విజయోత్సాహంగా కాంగ్రెస్ బైక్ ర్యాలీ..

### ప్రజా పాలనకు 1000 రోజుల విజయోత్సవం.. అడకుల నుంచి ముసాపేటకు భారీ ర్యాలీ

మహబూబ్ నగర్ బ్యూరో, సెప్టెంబర్ 5 (వార్త వేదిక సూర్య): తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలనకు 1000 రోజులు పూర్తవుతున్న సందర్భంగా నిర్వహిస్తున్న విజయోత్సవాల్లో భాగంగా దేవరకద్ర నియోజకవర్గంలో కాంగ్రెస్ శ్రేణులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అడకుల మండలం నుంచి ముసాపేట మండలం వరకు నిర్వహించిన ఈ ర్యాలీకి దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జీఎంఆర్ ) నాయకత్వం వహించారు.

ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత, అభిమానులు పెద్ద సంఖ్యలో బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. కాంగ్రెస్ జెండాలు, నినాదాలతో ర్యాలీ ఉత్సాహంగా కొనసాగింది.

ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమం, అభివృద్ధి, ప్రజలే కేంద్రంగా సాగుతున్న పాలనకు గుర్తుగా 1000 రోజుల విజయోత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ కార్యక్రమాలను చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

"ప్రజల కోసం.. ప్రజలతో కలిసి.. ప్రజా పాలన విజయోత్సవం" అనే నినాదంతో ర్యాలీ కొనసాగింది. దేవరకద్ర నియోజకవర్గంలో ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది.

## ఎన్టీఆర్ కళాశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 5 (వార్త వేదిక సూర్య ):




స్థానిక ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (అటానమస్)లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు, విద్యార్థినులు కలిసి భారత మాజీ రాష్ట్రపతి, తత్వవేత్త, విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కార్యక్రమంలో కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి. ప్రకాశ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించుకోవడం గర్వకారణమన్నారు. ఉపాధ్యాయుడు కేవలం పాఠ్యాంశాలను బోధించడమే కాకుండా విద్యార్థులకు ఎలా ఆలోచించాలి, ఎలా ప్రవర్తించాలి, జీవితంలో ఎలా ముందుకు సాగాలి అనే విషయాలను నేర్పిస్తారని తెలిపారు. ఒక మంచి ఉపాధ్యాయుడు మంచి విద్యార్థితో పాటు మంచి కుటుంబం, సమాజం, దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు.

ఫిజికల్ ఎడ్యుకేషన్ ఇంచార్జ్ డాక్టర్ కె. హరిబాబు మాట్లాడుతూ గురువులకు విద్యార్థులు ఇవ్వగలిగే అత్యుత్తమ బహుమతి వారి విజయం, మంచి వ్యక్తిత్వమన్నారు. విద్యార్థులు సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదిగి తల్లిదండ్రులు, గురువులు గర్వపడేలా చేయాలని సూచించారు.

ఉర్దూ విభాగాధిపతి అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మహ్మద్ వహిదుద్దీన్ మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకుని, దానిని సాధించేందుకు నిరంతరం కృషి చేయాలని సూచించారు. పరిస్థితులు భవిష్యత్తును నిర్ణయించవని, ఆలోచనలు, కృషి, నిర్ణయాలే భవిష్యత్తును తీర్చిదిద్దుతాయని అన్నారు. గురువులు, తల్లిదండ్రులు, సమయం, విద్యను గౌరవిస్తూ ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌తో కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలి : జిల్లా ఎస్పీ డి.జానకి

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 5 (వార్త వేదిక సూర్య ): లోక్ అదాలత్ ద్వారా చట్టపరంగా రాజీకి అవకాశం ఉన్న కేసులను సత్వరంగా పరిష్కరించేందుకు పోలీసు, న్యాయశాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎస్పీ డి.జానకి, సూచించారు.

జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో శనివారం కోర్టు లైజన్ అధికారులు, కోర్టు డ్యూటీ అధికారులతో ఎస్పీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సెప్టెంబర్ 12న నిర్వహించనున్న లోక్ అదాలత్కు సంబంధించి కేసుల పరిష్కారంపై అధికారులకు పలు సూచనలు చేశారు.

లోక్ అదాలత్‌లో పరిష్కారానికి అనుకూలమైన కేసులను ముందుగానే గుర్తించి, సంబంధిత కక్షిదారులతో సమన్వయం చేసుకుని సమర్థవంతమైన కౌన్సిలింగ్ నిర్వహించాలని ఆదేశించారు. ఇరుపక్షాల అంగీకారం, చట్టపరమైన అవకాశం ఉన్న కేసుల్లో మాత్రమే స్వచ్ఛందంగా రాజీ మార్గం ద్వారా పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

"రాజీ మార్గమే రాజమార్గం" అని పేర్కొన్న ఎస్పీ.. చిన్నచిన్న వివాదాలు సంవత్సరాల తరబడి కొనసాగితే కక్షిదారులకు సమయం, డబ్బు, శ్రమ వృథా కావడంతో పాటు కుటుంబ సంబంధాలు, సామాజిక సంబంధాలపై కూడా ప్రతికూల ప్రభావం పడుతుందని అన్నారు. కేసుల కారణంగా పెరిగే కక్షలు భవిష్యత్తులో మరిన్ని వివాదాలకు దారితీయకుండా సామరస్యపూర్వక పరిష్కారాల ప్రయోజనాలను కక్షిదారులకు వివరించాలని సూచించారు.

కక్షిదారులపై ఎలాంటి ఒత్తిడి, బలవంతం లేకుండా పూర్తి వివరాలను తెలియజేసి, వారు స్వచ్ఛందంగా చట్టబద్ధ పరిష్కారానికి ముందుకు వచ్చేలా కౌన్సిలింగ్ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే ఇరువర్గాల మధ్య సఖ్యత ఏర్పడిన కేసుల్లో అవసరమైన ప్రక్రియను వేగంగా పూర్తి చేసి లోక్ అదాలత్‌లో పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.

అలాగే కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని, చార్జిషీట్ల దాఖలు, సమన్లు, వారెంట్ల అమలు, సాక్షుల హాజరు, కోర్టు ప్రొసీడింగ్స్ తదితర అంశాల్లో సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని కేసుల పురోగతిని వేగవంతం చేయాలని ఎస్పీ ఆదేశించారు.

"ఒక కేసు ముగియడం అంటే కేవలం ఒక ఫైల్ మూసివేయడం కాదు.. రెండు కుటుంబాల మధ్య ఉన్న వివాదానికి పరిష్కారం చూపించడం" అని ఎస్పీ పేర్కొన్నారు. దర్యాప్తు నుంచి కోర్టు విచారణ పూర్తయ్యే వరకు ప్రతి దశలో బాధ్యతగా వ్యవహరించి, సమర్థవంతమైన ప్రాసిక్యూషన్‌కు అవసరమైన సహకారం అందించాలని సూచించారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకుని చట్టపరంగా పరిష్కరించదగిన కేసులను సత్వరంగా పరిష్కరించడం ద్వారా కక్షిదారులకు సమయం, ధనం, శ్రమ ఆదా కావడంతో పాటు సమాజంలో శాంతి, సామరస్యాలు పెంపొందుతాయని జిల్లా ఎస్పీ డి.జానకి, పేర్కొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తున్నాం..

### విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మౌలిక వసతులు, పౌష్టికాహారం -- ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి

మహబూబ్ నగర్ బ్యూరో, సెప్టెంబర్ 5 (వార్త వేదిక సూర్య): ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జీఎంఆర్) అన్నారు. చిన్నచింతకుంట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు నోట్‌బుక్స్, బ్యాగుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని విద్యార్థులకు వాటిని అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో విద్యా వ్యవస్థను నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం విద్యారంగంపై ప్రత్యేక దృష్టి సారించి పాఠశాలలు, కళాశాలల్లో మౌలిక వసతులను మెరుగుపరుస్తోందన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యారంగంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ సమీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు. విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకురావడానికి మాజీ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి నేతృత్వంలో విద్యా కమిషన్ ఏర్పాటు చేసి, విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యా నిపుణులతో చర్చించి రూపొందించిన సూచనల ఆధారంగా సంస్కరణలు అమలు చేస్తున్నామని చెప్పారు.




విద్యార్థులు ఆకలితో చదవాల్సిన పరిస్థితి ఉండకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వ పాఠశాలల్లో బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమం, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్నామని తెలిపారు. డిజిటల్ బోర్డులు, నోట్‌బుక్స్, విద్యా సామగ్రి, మెరుగైన తరగతి గదులు, పరిశుభ్రమైన వాతావరణం, అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తున్నామని పేర్కొన్నారు.

"విద్యే తలరాతలను మారుస్తుంది. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలి" అని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, అధ్యాపకులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## గురువులే సమాజానికి మార్గదర్శకులు..

### ఉపాధ్యాయులకు ఘన సన్మానం.. జిల్లా ఎస్పీ డి.జానకి..

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 5 (వార్త వేదిక సూర్య): గురుపూజోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో పోలీస్ లైన్ హైస్కూల్‌లో శనివారం గురుపూజోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డి.జానకి, ముఖ్య అతిథిగా హాజరై పాఠశాల ఉపాధ్యాయులను శాలువాలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించి గురుపూజోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. తల్లిదండ్రుల తర్వాత పిల్లలకు విద్యాబుద్ధులు, క్రమశిక్షణ, నైతిక విలువలు నేర్పి వారి భవిష్యత్తుకు బాటలు వేసేది ఉపాధ్యాయులేనని అన్నారు. ఒక విద్యార్థిని మంచి పౌరుడిగా తీర్చిదిద్దడంలో గురువుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు.

విద్యార్థుల్లో క్రమశిక్షణ, దేశభక్తి, సామాజిక బాధ్యత, నైతిక విలువలను పెంపొందించడంలో ఉపాధ్యాయులు మరింత చురుకైన పాత్ర పోషించాలని ఎస్పీ సూచించారు. ప్రస్తుత కాలంలో విద్యార్థులు సాంకేతికతను విస్తృతంగా వినియోగిస్తున్న నేపథ్యంలో వారిని సైబర్ నేరాలపై అప్రమత్తం చేయాలని తెలిపారు.

అనంతరం ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బందికి సైబర్ నేరాలపై ఎస్పీ అవగాహన కల్పించారు. ఫేక్ లింకులు, ఓటీపీ మోసాలు, నకిలీ ఉద్యోగాలు, పెట్టుబడి ఆఫర్లు, సోషల్ మీడియా మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ మోసానికి గురైన వెంటనే 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎన్.బి. రత్నం, ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, ప్రధాన అధ్యాపకులు మహమ్మద్ సజీద్ హుస్సేన్, ఆర్ఐలు కృష్ణయ్య, నగేష్, పోలీసు అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# చౌటుప్పల్ లో బోనాల పండుగ దృశ్యాలు











# యాదాద్రి భువనగిరి

## ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ప్యారారం పాఠశాల టీచర్ ఎండి. నియంత





**బొమ్మలరామారం, సెప్టెంబర్ 5,వార్తా వేదిక సూర్య:** యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మల రామారం మండలం ప్యారారం గ్రామంలోని మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు మహమ్మద్ నియంత ఉత్తమ ఉపాధ్యాయు రాలిగా అవార్డు అందుకున్నారు.మారుమూల పల్లెటూరులోని పాఠశాలలో గత 25 సంవత్సరాలుగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ, వారి భవిష్యత్‌కు బాటలు వేస్తున్నారు నియంత. విద్యార్థుల్లో విద్యతో పాటు క్రమశిక్షణ, విలువలు, సామాజిక బాధ్యత పెంపొందించేలా ఆమె ఎంతో కృషి చేశారు.గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తూ విద్యార్థుల జీవితాల్లో మార్పు తీసుకురావడమే లక్ష్యంగా నియంత కొనసాగిస్తున్న సేవలకు గుర్తింపుగా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డు రావడం ప్యారారం సర్పంచ్ మచ్చ పద్మ, గ్రామస్తులు అభినందనలు తెలిపారు. మీకు ఉత్తమ ఉపాధ్యాయురాలి అవార్డు రావడం గ్రామంతో పాటు పాఠశాలకు కూడా ఎంతో గర్వకారణమన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు మహమ్మద్ నియంతను సర్పంచ్ మచ్చ పద్మతో పాటు గ్రామస్థులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు అభినందించారు.

## మాంటిస్సోరి స్కూల్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**రాజపేట, సెప్టెంబర్ 5,వార్త వేధిక సూర్య :-** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల కేంద్రంలోని మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలకు విచ్చేసిన ఉపాధ్యాయులకు విద్యార్థులు పుష్పగుచ్చాలు అందజేసి ఆత్మీయ స్వాగతం పలికారు.అనంతరం విద్యార్థులు నిర్వహించిన ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఉల్లాసభరిత వాతావరణంలో సాగిన ఈ వేడుకల్లో.. తమకు విద్యాబుద్ధులు నేర్పుతూ భవిష్యత్తుకు మార్గనిర్దేశం చేస్తున్న గురువులను విద్యార్థులు ఘనంగా సత్కరించి తమ గౌరవాన్ని చాటుకున్నారు ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్: దశరథ్ ప్రిన్సిపాల్ ఆనంద్,అకౌంటెంట్లు భార్గవి, నవనీత ఉపాధ్యాయ బృందం రాజేశ్వరి, ప్రియాంక, శ్యామల, సుష్మ, సిద్దులు తదితరులున్నారు.

## బ్రిలియంట్ స్కూల్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**ఆత్మకూరు (ఎం), సెప్టెంబర్ 05, (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండల కేంద్రంలోని బ్రిలియంట్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా, ఘనంగా నిర్వహించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల సేవలను పలువురు కొనియాడారు.ఈ వేడుకలకు స్కూల్ ప్రిన్సిపాల్ పావని కోటేశ్వరి, బ్రిలియంట్ స్కూల్ చైర్మన్ ప్రతికంఠం పూర్ణచందర్ రాజు ముఖ్య అతిథులుగా హాజరై, సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సమాజ నిర్మాణంలో, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర మరవరానిదని పేర్కొన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్యనందిస్తూ, విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్న ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం విద్యార్థులు తమ ప్రియతమ ఉపాధ్యాయులను శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయుల పట్ల విద్యార్థులు చూపిన గౌరవాభిమానాలు, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యాదగిరి, రజిత, వైష్ణవి, విజయ, మెహరాజ్, అశ్విని, లావణ్య, మౌనిక, గౌతమి, భవాని, అఖిల, అనుష, ఉమ, సింధూజ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## పంతంగి గ్రామంలో ఘనంగా శ్రీ ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన



**చౌటుప్పల్ సెప్టెంబర్ 5 వార్తా వేదిక సూర్య** చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలో శ్రీ ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా శనివారం నిర్వహి ంచారు. గ్రామంలో నూతనంగా ప్రతిష్ఠించనున్న అమ్మవారి విగ్రహాన్ని డప్పు చప్పుడులతో, ఆటపాటల నడుమ గ్రామ ప్రధాన వీధుల గుండా అంగరంగ వైభవంగా ఊరేగించారు. ఊరేగింపులో పాల్గొన పెద్దలు,యువకులు "జై ముత్యాలమ్మ తల్లి" అంటూ భక్తి నినాదాలు చేశారు.అనంతరం ఆలయంలో వేద పండితుల వేద మంత్రోచ్ఛరణల మధ్య విగ్రహ ప్రతిష్ఠాపన,కుంకుమ పూజలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.అనంతరం భక్తులకు, గ్రామ ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు



అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు, గ్రామ సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు సభ్యులు,ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



## ఫారం పాండ్ నిర్మాణ పనులను పరిశీలించిన డిఆర్డిఓ టి నాగిరెడ్డి



**వలిగొండ, సెప్టెంబర్ 5 వార్తా వేదిక సూర్య:** :వలిగొండ మండలంలోని పహిల్వాన్‌పూర్ గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన ఫారం పాండ్ నిర్మాణ పనులను జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి టి. నాగిరెడ్డి శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామానికి చెందిన బద్దం జోష్ణారెడ్డి వ్యవసాయ భూమిలో నిర్మిస్తున్న ఫారం పాండ్ పనుల పురోగతి, నిర్మాణ నాణ్యత, కూలీలకు కల్పిస్తున్న ఉపాధి అవకాశాలను ఆయన పరిశీలి ంచారు.ఈ సందర్భంగా పనుల్లో నిమగ్నమైన కూలీలతో డీఆర్‌డీఓ నాగిరెడ్డి నేరుగా మాట్లాడారు. పనుల నిర్వహణ, కూలీలకు అందుతున్న ఉపాధి, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు పనులు కల్పించడంతో పాటు వ్యవసాయానికి ఉపయోగపడే శాశ్వత ఆస్తులను సృష్టించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ఆయన తెలిపారు. పహిల్వాన్‌పూర్‌లో జరుగుతున్న ఫారం పాండ్ నిర్మాణ పనుల పురోగతి, నాణ్యత పట్ల డీఆర్‌డీఓ నాగిరెడ్డి సంతృప్తి వ్యక్తం చేశారు. నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏపీవో పరశురాములు, ఇంజినీరింగ్ కన్సల్టెంట్ విక్రమ్, టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ విజయ, గ్రామ పంచాయతీ కార్యదర్శి స్నేహలత తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై నిరంతర కృషి

### 10 వార్డు కౌన్సిలర్ మధు



**మోత్కూరు, సెప్టెంబర్ 05 ( వార్త వేదిక సూర్య ):** మోత్కూరు మున్సిపల్ పరిధిలోని ధర్మపురం గ్రామంలో దుర్గమ్మ గుడి వద్ద రోడ్డుకు ఇరువైపులు ఉన్న చెట్ల కొమ్మలు విద్యుత్ తీగల ను తాకూతూ తరచూ కరెంటు అంతరాయం కలిగిస్తున్నాయని ఆ గ్రామస్తులు స్థానిక కౌన్సిలర్ నల్ల మధు యాదవ్ దృష్టికి శనివారం తీసుకెళ్లారు. ఆయన వెంటనే స్పందించి ప్రజల భద్రత దృష్ట్యా తన సొంత ఖర్చులతో చెట్లను తొలగింపచేశారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ విద్యుత్ తీగలపైకి చెట్లు వెళ్లడం వల్ల ఎప్పుడు ప్రమాదం జరుగుతుందని స్థానికులు తమ దృష్టికి తీసుకరావడంతో తన సొంత నిధులతో అడ్డు ఉన్న చెట్లను తొలగింప చేశానని తెలిపారు. ప్రజల ఇబ్బందులు తొలగించిన కౌన్సిలర్ మధు యాదవ్ కు ఆ గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.తనను గెలిపించిన ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటానన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం ధ్యేయంగా కృషి చేస్తానని మధు యాదవ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానికులు అనంతరెడ్డి,వర్రె రాములు,జటంగి పరుశరాములు,అశోక్,నల్ల మహేష్,వర్రె నరేందర్, ఏనుగుల మల్లయ్య మదన చారి,వార్డు ఆఫీసర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మూడో మహాసభల జయప్రదం పై ఉద్యమనిది సేకరణ





**చౌటుప్పల్,సెప్టెంబర్ 5 వార్తా వేదిక సూర్య:** సెప్టెంబర్ 8,9,10 తేదీలలో యాదగిరిగుట్టలో జరిగే ఏఐవైఎఫ్ రాష్ట్ర 3వ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, బచ్చనగొని గాలయ్య, పల్లె శేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం చౌటుప్పల్ లో ఏ ఐ వై ఎఫ్ వాల్ మహాసభ ల విజయవంతం కోరుతూ ఉద్యమనిది, విరాళాలు సేకరణ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 8వ తేదీన యాదగిరిగుట్ట పట్టణంలో భారీఎత్తున యువజన కవాతు నిర్వహిస్తున్నట్లు 9 10 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి వచ్చిన ప్రతినిధులతో మహాసభలు ఉంటాయని, ఈ మహాసభ లకు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని పాలకులు అవలంబించే విద్యార్థి యువజన విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలకు శ్రీకారం చుట్టాలని వారు అన్నారు. దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో యువత ప్రధాన పాత్ర పోషిస్తుందని, దేశంలో ప్రజాస్వామ్య లౌకిక విలువల పరిరక్షణ కోసం ఏఐవైఎఫ్ నిరంతరం కృషి చేస్తుందని. యువత చెడు వ్యసనాలకు చెడు మార్గాలకు దూరంగా ఉంటూ సమాజానికి తమ వంతు సేవ చేయాలని, దోపిడీ అవినీతి రహిత సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని ఆయన అన్నారు. సమగ్ర యువజన విధానం అమలు కోసం, విద్య వైద్య ఉపాధి హక్కుల సాధనకై ఏఐవైఎఫ్ నిరంతర పోరాటాలు నిర్వహిస్తుందని, ఇదే తరుణంలో యాదగిరిగుట్టలో జరిగే రాష్ట్ర మూడో మహాసభలు భవిష్యత్తు యువజన ఉద్యమాలకు దిక్సూచిగా నిలబడాలని వారు ఆకాంక్షించారు. సిపిఐ జిల్లా సమితి సభ్యులు దుబ్బాక భాస్కర్, కలకొండ సంజీవ, ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండూరి వెంకటేష్, బద్దుల సుధాకర్, టంగుటూరు రాములు, నీళ్ల బిక్షపతి, సూర్వి నర్సింహా,ఏఐవైఎఫ్ నాయకులు సింగపంగ రమేష్, గడ్డం యాదగిరి, లాలు, మండల అధ్యక్షులు గుండెబోయిన భాస్కర్,దాసరి కృష్ణ ఉబ్బు దర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని, విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

### ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య

**యాదాద్రి భువనగిరి,సెప్టెంబర్ 5 వార్తావేదిక సూర్య:-** విద్యార్థిని, విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య అన్నారు.శనివారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో ఉపాధ్యాయుల దినోత్సవం మరియు దిగంవత మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని జరుపుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి పెద్ద పీట వేసి అనేక కార్యక్రమాలు చేపడుతున్నదన్నారు. సమాజంలో పవిత్రమైన స్థానం ఉపాధ్యాయులదని ఆయన కొనియాడారు.రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల ప్రతిభను గుర్తించి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేయడం ఉపాధ్యాయులకు ఎంతో గౌరవ ప్రదంగా ఉంటుందన్నారు. గురువులను సన్మానించుకోవడం అంటే ఒక జన్మదిన ధన్యమే అని అన్నారు. తల్లిదండ్రుల తర్వాత మనం ఎక్కువ గౌరవించేది గురువులని అన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు జన్మనిస్తే వారిని తీర్చిదిద్దే బాధ్యత గురువులదేనని వారి సేవలను కొనియాడారు. గురువులు ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తులో వెలుగులు నింపారని తెలిపారు. ఉపాధ్యాయుల శ్రమ మట్టిలో మాణిక్యం లాంటిది అని, ఉపాధ్యాయులు పిల్లలను తన సొంత పిల్లలుగా చూసుకుంటున్నారని తెలిపారు. తాను రైతు కుటుంబంలో పుట్టి ఒక ఉన్నత స్థాయికి ఎదిగామంటే ఆ గౌరవ ప్రదం గురువులకే దక్కుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం భారతదేశం తోనే కాకుండా ప్రపంచ దేశాలతో పోటీ పడే విధంగా విద్యా రంగం పై పెద్దపీట వేసిందని అన్నారు.ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు సన్న బియ్యంతో మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని ఇవ్వడం జరుగుతుందని అన్నారు. పాఠశాలలో అన్ని మౌలిక వసతులను కల్పించడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఉపాధ్యాయులు ఏ పని చేసిన ఒక చిత్త శుద్ధితో పని చేస్తారని ఉపాధ్యాయులను అభినందించారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్



భాస్కర్ రావు మాట్లాడుతూ... ముందుగా ఉపాధ్యాయులందరికీ ఉపాధ్యాయుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయులు సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. విద్యార్థులకు విద్యాబోధనతో పాటు మంచి నడవడిక, క్రమశిక్షణ, నైతిక విలువలు నేర్పిస్తూ వారిని ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు చేస్తున్న కృషి అభినందనీ యమన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధ్యాయులే మార్గదర్శకులని, వారి బోధన, ప్రోత్సాహం విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపుతారన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ విద్యార్థుల్లో సృజనాత్మకత, నైపుణ్యాలను పెంపొందించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచి, ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య, ఆహారం అందేలా ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని అన్నారు.అనంతరం 80 మంది ఉపాధ్యాయులకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులను పుంస్కారాలు,మెమెంటో శాలువాతో సత్కరించా రు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయచైర్మన్ అవేజ్ చిస్తి, జడ్పీ సీఈఓ శోభారాణి,జిల్లా విద్యాధికారి బిక్షపతి,మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖలో శ్రీకాంత్ రెడ్డి పదేళ్ల సేవా ప్రస్థానం

### ఘనంగా సత్కరించిన స్నేహితులు, స్థానికులు



**మోటకొండూరు, సెప్టెంబర్ 5(వార్త వేధిక సూర్య):-** మండలంలోని నాంచారిపేట గ్రామ పంచాయతీ పరిధి తుంబాయి గ్రామానికి చెందిన పీసరి శ్రీకాంత్ రెడ్డి టీజీ ఎస్పీడీసీఎల్ (తెలంగాణ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ) లో ఉద్యోగిగా చేరి పదేళ్లు విజయవంతంగా పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను స్థానికులు, స్నేహితులు ఘనంగా సత్కరించారు. ఈ వేడుకను పురస్కరించుకుని సహచరులు శ్రీకాంత్ రెడ్డితో కేక్ కట్ చేయించి, శాలువాతో సన్మానించారు. పదేళ్లుగా ఆయన ప్రజలకు అందిస్తున్న సేవలను అభినందిస్తూ, భవిష్యత్తులో ఉద్యోగపరంగా మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాల సంఘం చైర్మన్ పైళ్ల సుదర్శన్ రెడ్డి, నాంచారిపేట 6వ వార్డు మెంబర్ పైళ్ల మహేష్ రెడ్డి, నాయకులు మామిడి రాజశేఖర్ రెడ్డి, పెద్దిరెడ్డి రామిరెడ్డి, టింకు, లింగం, నిరంజన్, రమేష్, కృష్ణారెడ్డి, శ్రీనివాస్, కిరణ్, హేమంత్, రాజు తదితరులతో పాటు పలువురు స్నేహితులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పవిత్రాత్మ పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం




**వలిగొండ, సెప్టెంబర్ 5 (వార్తావేదిక సూర్య)** డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకొని వలిగొండ మండల కేంద్రంలోని పవిత్రాత్మ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ సవిత మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో విలువైనదని,వారు తమ జీవితాన్ని విద్యార్థులకు ధారపోసి ఉన్నత విద్యను అభ్యసించడానికి కృషి చేస్తున్నటువంటి బాధ్యత ఉపాధ్యాయ వృత్తిపై ఉన్నదని కొనియాడారు.అనంతరం విద్యార్థులు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి ఉపాధ్యాయులను అలరింపజేశారు.ఉపాధ్యాయులకు క్రీడలను నిర్వహించి ఉల్లాసపరిచారు.ఈ కార్యక్రమంలో సిస్టర్ జెనిఫర్,సిస్టర్ రోస్,సిస్టర్ లిడియా,సిస్టర్ ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2, సంచిక : 109 || ఆదివారం || సెప్టెంబర్, 6, 2026



# యాదాద్రి భువనగిరి

## ట్రినిటీ హైస్కూల్లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**చౌటుప్పల్ సెప్టెంబర్ 5 వార్తా వేదిక సూర్య** చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని ట్రినిటీ హైస్కూల్లో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదిన సందర్భంగా శనివారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం డైరెక్టర్ కం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సాధారణ ఉపాధ్యాయ స్థాయి నుండి భారతదేశం మొదటి పౌరుడు రాష్ట్రపతి వరకు అంచలంచలుగా ఎదిగిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జీవిత చరిత్ర గురించి విద్యార్థులకు వివరంగా వివరించారు అలాగే డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదిన ము ను ఉపాధ్యాయ దినోత్సవం గా జరుపుకుంటున్నామని అన్నారు అలాగే విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా వివరించారు స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా వివరించి విద్యార్థులకు బోధన చేశారు ఒకరోజు ఉపాధ్యాయుల గా వివరించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ డాక్టర్ మంజుల అభినందించారు ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ కెవిబి కృష్ణారావు కోఆర్డినేటర్స్ ఎం శివరాణి శివాని నీరజ మంజుల స్వప్న కొండమ్మ జ్యోతి సబిత లో కుమారి స్వప్న అనూష పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవ కమిటీ నూతన కార్యవర్గం ఎన్నిక



**భువనగిరి టౌన్, సెప్టెంబర్ 5 ,వార్త వేదిక సూర్య** భువనగిరి పట్టణంలో గణేష్ ఉత్సవ కమిటీ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భువనగిరి మున్సిపల్ చైర్పర్సన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మాజీ అధ్యక్షులు రత్నపురం శ్రీశైలం అధ్యక్ష పదవీకాలం రెండు సంవత్సరాలు పూర్తికావడంతో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షురాలిగా తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్, అధ్యక్షుడిగా పసుపునూరి నాగభూషణం, ఉపాధ్యక్షులుగా పాదరాజు ఉమాశంకర్, కిమోజు మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శులుగా జెర్రిపోతుల భరత్, బెల్లంకొండ చంద్రకాంత్, కోశాధికారులుగా గాయపాక పృథ్వి, కూర నరేందర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు పసుపునూరి నాగభూషణం మాట్లాడుతూ.. రాబోయే గణపతి నవరాత్రి ఉత్సవాలను గతంలో కంటే మరింత వైభవంగా, ఘనంగా, శాంతియుత వాతావరణంలో నిర్వహిస్తామని తెలిపారు. గతంలో ఎదురైన సమస్యలను దృష్టిలో ఉంచుకుని అన్ని ప్రభుత్వ శాఖలు, అధికార యంత్రాంగం, హిందూ సంఘాలు, యువజన సంఘాలతో సమన్వయంతో పనిచేసి ఉత్సవాలను విజయవంతం చేస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో వివిధ హిందూ సంఘాల ప్రతినిధులు, యువజన సంఘాల నాయకులు, గణపతి మండపాల అధ్యక్షులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

### చిన్ననాటి గురువును సన్మానించిన ఎమ్మెల్యే



**మోత్కూరు, సెప్టెంబర్ 05 ( వార్త వేదిక సూర్య ):** నేటి సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవం అని పురస్కరించుకొని శనివారం స్థానిక ఎమ్మెల్యే తాను మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని బాల్య దశలో చదువుకున్న సమయంలో తను ఆత్మీయ గురువైన కల్వల ప్రకాష్ రాయుడు విద్య బోధన చేసినందున ఆయనను శాలువాతో సన్మానించి నూతన వస్త్రాలను అందజేయడంతో పాటు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం గురువు ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మ నాన్నల తర్వాత సమాజానికి ఉపయోగపడే ఉపాధ్యాయులనేనని పేర్కొన్నారు. తమకు విద్య నేర్పిన గురువులను ఎప్పటికీ మర్చిపోకూడదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు గుండగోని రామచంద్రుగౌడ్ , రాచకొండ బాలరాజు, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ గుర్రం లక్ష్మీ నర్సింహ్మారెడ్డి,డిసిసి కార్యదర్శి కూరేళ్ల శ్రీరాములు, స్థానిక కౌన్సిలర్ పన్నాల శ్రీవిద్య శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోచం జగన్, స్థానిక నాయకులు గడ్డం సోమ నర్సయ్య, బద్దం నాగార్జున రెడ్డి, బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి, గనగాని నర్సయ్య, చింతల విజయభాస్కర్ రెడ్డి కళ్లెం నర్సయ్య స్వామి ,సురేష్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రజల వద్దకే పాలన..
# కాటేపల్లిలో ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మార్నింగ్ వాక్

**క్షేత్రస్థాయిలో సమస్యల పరిశీలన,**
**ఇందిరమ్మ ఇళ్లపై ఆరా**
**రూ.36 కోట్లతో ఆలేరు**
**- బీటీ రోడ్డుకు శంకుస్థాపన**
**ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా**
**టీచర్లకు సన్మానం**





**మోటకొండూరు, సెప్టెంబర్ 5(వార్త వేదిక సూర్య):**-కార్యాలయాల్లో కూర్చొని వినడం కాకుండా, నేరుగా ప్రజల మధ్యకు వెళ్లి సమస్యలు పరిష్కరించడమే నిజమైన ప్రజాపాలన అని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. మండలంలోని కాటేపల్లి గ్రామంలో ఆయన 'మార్నింగ్ వాక్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వీధుల్లో పర్యటించిన ఆయన.. ప్రజలను నేరుగా కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో మాట్లాడి, నిర్మాణ పనుల పురోగతిని, బిల్లుల మంజూరులో ఎదురవుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అలాగే అర్హులైన వారు ఎంతమంది ఉన్నారో ఆరా తీశారు. గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ, సీసీ రోడ్ల అవసరాలపై ప్రజలతో చర్చించి, వాటిని ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని, ప్రభుత్వ పాఠశాలను ఎమ్మెల్యే సందర్శించారు. విద్యార్థులతో ముచ్చటించి, వారికి అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి (ఉపాధ్యాయ దినోత్సవం)ని పురస్కరించుకుని ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపి, వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు.

**రూ. 36 కోట్లతో బీటీ రోడ్డుకు శంకుస్థాపన...**

కాటేపల్లి గ్రామం మీదుగా మోటకొండూరు, ఆలేరు వరకు రూ.36 కోట్లతో నూతనంగా నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య శంకుస్థాపన చేశారు. ఈ రహదారి పూర్తయితే వలిగొండ నుంచి ఆలేరు వైపు ప్రయాణించే వారికి రాకపోకలు సులభతరం కావడంతో పాటు ప్రయాణ సమయం ఆదా అవుతుందని ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగు, సాగునీటికి ఇబ్బందులు లేకుండా మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తోందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజలు అధికారుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, ప్రభుత్వమే ప్రజల వద్దకు వస్తుందని ఆయన భరోసా ఇచ్చారు.

## నీళ్లు,నిధులు,నియామకాలు హక్కుల సాధనే లక్ష్యం

**ఎంపల్ల పురుషోత్తం రెడ్డి**



**నల్లగొండ వార్తావేదిక సూర్య:** ఎందరో అమరుల బలిదానాలు, ప్రజల పోరాటాలు, ఉద్యమకారుల త్యాగాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలు ఇంకా పూర్తిస్థాయిలో నెరవేరలేదని, నీళ్లు, నిధులు, నియామకాలు, ఉచిత విద్య, ఉపాధి, నాణ్యమైన ఉచిత వైద్యం, సమానత్వం, సమాన హక్కుల కోసం మరో ప్రజా ఉద్యమం అవసరమని తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా చైర్మన్ ఎంపల్ల పురుషోత్తం రెడ్డి పేర్కొన్నారు. శనివారం నల్లగొండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూతెలంగాణ ఉద్యమంలో ప్రజాసంఘాలు, ఉద్యోగులు, కార్మికులు, కర్షకులు, మేధావులు, ఉద్యమకారులు కీలక పాత్ర పోషించారని, అయితే రాష్ట్రం ఏర్పడి సంవత్సరాలు గడుస్తున్నా సామాన్య ప్రజల జీవితాల్లో ఆశించిన స్థాయిలో మార్పు కనిపించడం లేదన్నారు. గత పాలకులు, ప్రస్తుత పాలకులు రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టడంలో పోటీపడుతున్నారనే విమర్శలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయని తెలిపారు. ఈ పరిస్థితుల్లో పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా ప్రజాస్వామిక శక్తులన్నీ ఏకమై నూతన ప్రజాస్వామిక తెలంగాణ నిర్మాణం కోసం మరో ప్రజా పోరాటానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. 32 ప్రజాసంఘాలతో తెలంగాణ జేఏసీ పునర్నిర్మాణం చేసి

ప్రజల హక్కులు, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం తెలంగాణ వ్యాప్తంగా ఉన్న 32 ప్రజాసంఘాల ప్రతినిధులు ఏకమై తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీని బలోపేతం చేస్తున్నారని తెలిపారు. తెలంగాణ జేఏసీ రాష్ట్ర చైర్మన్గా హైకోర్టు అడ్వకేట్ జి. కరుణాకర్ రెడ్డిని ఎన్నుకుని, ఆయన నాయకత్వంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ప్రజాసంఘాలు, ప్రజాస్వామికవాదులు, మేధావులు, ఉద్యోగులు, కార్మికులు, కర్షకులను సమన్వయం చేస్తూ జిల్లా కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణ జేఏసీ రాష్ట్ర చైర్మన్ జి. కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎంపల్ల పురుషోత్తం రెడ్డి ని జిల్లా చైర్మన్గా ఎన్నిక రాష్ట్ర కమిటీ ఏకగ్రీవ నిర్ణయమని తెలిపారు. నల్లగొండ జిల్లాలోని అన్ని ప్రజాసంఘాలు, ప్రజాస్వామిక శక్తులను సమన్వయం చేస్తూ ప్రజా సమస్యలపై ఉద్యమాలను నిర్మించాలని సూచించారు. ఈ సమావేశంలో విశ్వహిందూ పరిషత్ ప్రఖండ నాయకులు పైళ్ల మన్మథరెడ్డి, రిటైర్డ్ టీచర్ యానాల పాపిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ముచ్చపోతుల వెంకన్న, గంధం అశోక్, ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షుడు యార శ్రీను, వేల్పుల వెంకన్న, బహుజన సమాజ్ పార్టీ నాయకులు వేముల సహదేవుడు, చింతపల్లి సైదులు, తెలగమల్ల యాదగిరి, శనగోని సత్తయ్య, తండు పున్నయ్య, సామాజిక ఉద్యమకారుడు, తెలంగాణ భూమి రిపోర్టర్ వేముల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరాపార్క్ ధర్నాలో పాల్గొన్న బిజెపి నాయకులు



**మోత్కూరు, సెప్టెంబర్ 05 (వార్త వేదిక సూర్య):** రాష్ట్రంలో నిరుపేదల భూములు, ఇళ్లలను 22 ఏ నిషేధిత జాబితాలో పెట్టడాన్ని రాష్ట్ర ప్రభుత్వ వైఖరి నిరసిస్తూ బిజెపి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద చేపట్టిన మహా ధర్నాలో మోత్కూరు బిజెపి మండల నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు జితేందర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు రాగారపు మల్లేశం ప్రధాన కార్యదర్శి పైళ్ళ సతీష్, ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి కొంపల్లి గణేష్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు భీముడి తిరుమలరెడ్డి, మండల నాయకులు నల్ల పోగుల వెంకన్న కడమంచి సైదులు,గణేష్ ,ధర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డు ప్రశంస పత్రాలను విప్ అయిలయ్య చేతుల మీదుగా అందజేత



**మోత్కూరు, సెప్టెంబర్ 05 ( వార్త వేదిక సూర్య):** జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు ప్రధానం, ప్రశంస పత్రాలను మోత్కూరు మండలంలోని పాటిమట్ల మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఇండ్ల రాంప్రసాద్ దర్శనం వెంకన్నలకు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అయిలయ్య మాట్లాడుతూ విద్యార్థులను దేశ భవిష్యత్ లో తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్న ఉపాధ్యాయుల పనితీరును అభినందనీయమన్నారు జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికై అవార్డు గ్రహీతలను ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవినేని అరవిందరాయుడు మిర్యాల దామోదర్ ఉపాధ్యాయులు డి వెంకటయ్య టి అంజయ్య లింగయ్య శ్రీనివాస్ రామకృష్ణ రవికుమార్ ఉప్పలయ్య గాదె వెంకటేశ్వర్లు తిరుపతి యాదయ్య అభినందించారు.. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి,అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు తదితరులు. పాల్గొన్నారు.

## భువనగిరి సమగ్ర అభివృద్ధికి రూ.270 కోట్లు మంజూరు చేయాలి

**సీఎం రేవంత్‌రెడ్డికి మున్సిపల్ చైర్మన్ తంగాళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ వినతి**



**భువనగిరి టౌన్, సెప్టెంబర్ 5 ,వార్త వేదిక సూర్య** యాదాద్రి-భువనగిరి జిల్లా కేంద్రంగా ఉన్న భువనగిరి పట్టణాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ మోడల్ అర్బన్ సెంటర్‌గా అభివృద్ధి చేసేందుకు రూ.270 కోట్ల ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని మున్సిపల్ చైర్మన్ తంగాళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు. నకిరేకల్‌లో నిర్వహించిన ప్రజా వికాస్ సభకు హాజరైన ముఖ్యమంత్రిని కలిసి ఆమె వినతిపత్రం సమర్పించారు. భువనగిరి పట్టణం చారిత్రక భువనగిరి కోటకు ప్రసిద్ధి చెందిందని, హైదరాబాద్‌కు 48 కిలోమీటర్లు, యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి 13 కిలోమీటర్ల దూరంలో ఉందని వినతిపత్రంలో పేర్కొన్నారు. 2019లో రాయిగిరి, పాగిడిపల్లి, బొమ్మాయిపల్లి గ్రామాలు మున్సిపాలిటీలో విలీనం కావడంతో పట్టణ పరిధి విస్తరించిందని, ప్రస్తుతం జనాభా సుమారు 78 వేలకు చేరిందని తెలిపారు. యాదాద్రి టెంపుల్ కారిడార్, ఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధి, పెరుగుతున్న తేలియాడే జనాభా నేపథ్యంలో పట్టణంపై మౌలిక వసతుల భారం పెరుగుతోందని వివరించారు. తాగునీరు, పారిశుద్ధ్యం, డ్రైనేజీ, రహదారులు వంటి సౌకర్యాలను మరింత మెరుగుపర్చాల్సిన అవసరం ఉందన్నారు.

మూడు ప్రధాన అభివృద్ధి ప్రతిపాదనలు

భువనగిరిని 'క్లీన్ అండ్ గ్రీన్ భువనగిరి'గా, స్వచ్ఛ తెలంగాణలో ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన నిధులు, అదనపు సిబ్బందిని త్వరితగతిన మంజూరు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డిని ఆమె కోరారు. ఈ సందర్భంగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, టీపీసీసీ సభ్యులు తంగాళ్లపల్లి రవికుమార్, మాజీ ఎంపీపీ చిరక శ్రీశైలం, మున్సిపల్ చైర్మన్ తంగాళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ తదితరులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**రామన్నపేట, సెప్టెంబర్5 ,(వార్త వేదిక సూర్య)** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలను ఎన్.ఎస్.ఎస్ (చీరూ) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ జగదీష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జగదీష్ మరియు ఇతర అధ్యాపక సిబ్బంది విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవిత విశేషాలను, సమాజంలో ఉపాధ్యాయుల ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులు గురుభక్తిని కలిగి ఉంటూ, ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా రిటైర్డ్ ప్రిన్సిపల్ శ్రీ బుంగ సంజీవ గారు పాల్గొని గత విద్యా సంవత్సరం లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని విద్యార్థులకు అందించి వారి భవిష్యత్ మార్గనిర్దేశనం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ప్రసూనదేవి, పున్నారావు, మందడి వెంకట్ రెడ్డి,నరసింహారావు, కిరణ్,కవిత,రాజేశ్వరి, శ్రీకాంత్, నగేశ్, అశోక్ కుమార్,అశోక్ రెడ్డి,ఉపేందర్ రావు,శ్రవణ్ కుమార్,పరుశురాం, నాగమణి, నాన్ టీచింగ్ స్టాఫ్ పుష్పలత నర్సయ్య వెంకటయ్య మరియు ఎన్.ఎస్.ఎస్ స్వచ్ఛంద కార్యకర్తలు మరియు విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉపాధ్యాయులను సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు

## పదవీ విరమణ శుభాకాంక్షలు



మీ కుటుంబ సభ్యులు, మీ బంధువులు, మీ ఆఫీసులో ఉద్యోగులు
ఏవరైనా రిటైర్డ్ అవుతున్నారా ! అయితే వారికి మీరు
శుభాకాంక్షలు తెలుపాలనుకుంటున్నారా
మా వార్త వేదిక సూర్య దినపత్రిక
ద్వారా తెలియజేయగలరు.
పూర్తి వివరాలకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
సెల్: 9985389183, 7386949183

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305**, Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**